# విశాలభారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్ 03.12.2024 | 24 క్యారెట్లు 78,115.00 | కిలో వెండి 99,302.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:41

www.vishalabharati.com


## మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచాలి

- కుటుంబసభ్యులకు చూపించండి
- ఎన్‌కౌంటర్‌పై పోలీసులకు హైకోర్టు కీలక ఆదేశాలు
- పౌరహక్కుల సంఘం పిటిషన్‌పై విచారణ
- బూటకపు ఎన్‌కౌంటర్ కాదన్న డీజీపీ




విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఏటూరు నాగారంలో మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని పౌరహక్కుల సంఘం తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. భోజనంలో మత్తుపదార్థాలు కలిపి

..మిగతా 2 లో




# రేవంత్.. ఖబడ్దార్..!

## బీఆర్ఎస్ కార్యకర్తల జోలికొస్తే ఊరుకోం

- కేసీఆర్ మొక్క కాదు.. వేగు చుక్క
- నీ గురువులకే చుక్కలు చూపించిండు
- బీఆర్ఎస్‌పాలనలో నిధుల వరద
- కాంగ్రెస్ పాలనతో తిట్ల వరద పారుతోంది
- యథా రా జా.. తథా ప్రజా అన్నట్లుగా పాలన
- సీఎం రేవంత్‌కు ఎమ్మెల్సీ కవిత వార్నింగ్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

జైలు నుంచి విడుదలయ్యాక కొన్నాళ్లు మౌనంగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత స్పీడు పెంచారు. పార్టీ కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై చేసే కామెంట్లలోనూ పదును పెంచారు. సోమవారం నాడు కవిత నివాసంలో కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు విద్యాసాగరరావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులపై కేసులు పెట్టి వేధిస్తే ఊరుకోబోమని సీఎంకు వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ మొక్క అని రేవంత్ వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందని మండిపడ్డారు. కేసీఆర్ మొక్క కాదు పీకేయడానికి.. కేసీఆర్ ఒక వేగు చుక్క అని తెలిపారు. రేవంత్ గురువులకే చుక్కలు చూపించి తెలంగాణ సాధించిన వ్యక్తి కేసీఆర్ అని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో నిధుల వరద పారేదని.. ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో తిట్ల వరద



..మిగతా 2 లో



# మరో 10 ఏళ్లు మాదే అధికారం



- ప్రభుత్వాన్ని బద్నాం చేసే వారికి ప్రజలే వాత పెట్టాలి
- ఏడాదిలో 50వేల ఉద్యోగాలిచ్చాం
- విద్య, వైద్యమే మా ప్రధాన ఎజెండా
- త్వరలో గ్రూప్–1 నియామక పత్రాలు
- ప్రజాపాలన విజయోత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రానున్న పదేళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాహితం కోసం పనిచేస్తున్న ప్రజాప్రభుత్వాన్ని బద్నాం చేసేవారికి ప్రజలే కర్రు కాల్చి వాత పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. విద్య, వైద్యం తమ సర్కార్ తొలి ప్రాధాన్యమన్నారు. ఏడాదిలో 50 వేల ఉద్యోగాలు భర్తీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్ లో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో

..మిగతా 2 లో

# అప్పుడు రజినీ.. ఇప్పుడు గజినీ..

- రేవంత్ రెడ్డి అపరిచితుడు
- సీఎంది రెండు నాల్కల ధోరణి
- ఆయన మాటలు నమ్మి జనం మోసపోయారు
- పింఛన్లు పెంచలే.. రైతు బంధు పోయింది
- ప్రజలను పిచ్చోళ్లను చేయొచ్చని నేతలు అనుకుంటారు
- మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం

2 లో



## లారీ రూపంలో దూసుకొచ్చిన మృత్యువు

- రంగారెడ్డి జిల్లా ఆలూరు స్టేజీ వద్ద బీభత్సం
- ఆరుగురు దుర్మరణం.. 20 మందికి తీవ్ర గాయాలు
- మృతులు, గాయపడ్డవారంతా చిరు వ్యాపారులే
- పలువురి పరిస్థితి విషమం
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- ఘటనపై విచారం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు

2 లో





## కొట్టుకుపోయిన బస్సులు, కార్లు

- తమిళనాడుపై ఫెంగల్ తుఫాన్ ఎఫెక్ట్
- పలు ప్రాంతాలను ముంచెత్తిన భారీ వర్షా లు

2 లో




## రాబోయే రోజుల్లో.. జీఎస్టీ బాదుడే..

- సిగరెట్లు, పొగాకు, కూల్‌డ్రింక్స్‌పై 35 శాతానికి జీఎస్టీ పెంపు
- రెడీమేడ్ దుస్తుల రేట్లపైనా హేతుబద్ధీకరణ
- 148 రకాల వస్తువులపై పన్ను రేట్ల సర్దుబాటు
- జీఎస్టీ రేట్లపై మంత్రుల బృందం ప్రతిపాదనలు

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై సోమవారం జరిగిన మంత్రుల బృందం (జీఓఎం) కూల్‌డ్రింక్స్, సిగరెట్లు, పొగాకు, ఇతర అనుబంధ ఉత్పత్తులపై ప్రస్తుతం ఉన్న 28 శాతం జీఎస్టీని 35 శాతానికి పెంచాలని

..మిగతా 2 లో



## బెయిల్ వచ్చిన మర్నాడే మంత్రి పదవా?

- ఇదెక్కడికి చోద్యం
- ఆయన సాక్షులను ప్రభావితం చేసే చాన్స్ లేదా?
- అసలు తమిళనాడులో ఏం జరుగుతోంది?
- సెంథిల్ బాలాజీ మంత్రిగా ప్రమాణం చేయడంపై సుప్రీం విస్మయం

2 లో

# నగర శివార్లలో పరువు హత్య..

## ప్రాణం తీసిన కులాంతర ప్రేమ వివాహం

- అక్కను నడిరోడ్డుపై నరికేసిన తమ్ముడు
- కులం తక్కువ వాడిని పెళ్లిచేసుకుందని పగ
- కారుతో ఢీకొట్టి.. గొంతు నరికి హత్య
- ఇబ్రహీంపట్నంలో దారుణ ఘటన
- రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం
- కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న మృతురాలు
- ఆస్తి తగాదాలే కారణమని అనుమానాలు

విశాలభారతి, ఇబ్రహీంపట్నం:

తమ్ముడి కులకావరానికి లేడీ కానిస్టేబుల్ బలైపోయింది. కులాంతర వివాహం చేసుకుందని సొంత అక్కనే చంపేశాడు తమ్ముడు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో జరిగిన ఈ పరువు హత్య తెలంగాణలో కలకలం రేపుతోంది.. కులాంతర ప్రేమ వివాహం చేసుకుందని కానిస్టేబుల్ నాగమణిని తమ్ముడు పరమేష్ నరికి చంపాడు. ఈ దారుణ ఘటన రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో సోమవారం ఉదయం చోటుచేసుకుంది. ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న నాగమణి సోమవారం ఉదయాన్నే స్వగ్రామం



రాయపోలు నుంచి హయత్‌నగర్ బయల్దేరింది. ఈ క్రమంలో నాగమణి కోసం దారికాచిన తమ్ముడు పరమేష్. ముందుగా కారుతో ఢీకొట్టి ఆమె కింద

..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
03.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## రేవంత్.. ఖబడ్దార్..!

మొదటిపేజీ తరువాయి: పారుతోందని విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు అదే పనిగా తిట్ల పరిపాలన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రేపటి నుంచి తాను జిల్లాల్లో పర్యటిస్తానని బీఆర్ఎస్ శ్రేణులు అండగా ఉంటానని అధైర్యపడవద్దని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని అన్నారు. డిసెంబర్ 4నుంచి 8వ తేదీ వరకు పలు జిల్లాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ జాగృతి ఉమ్మడి జిల్లాల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కవిత అధ్యక్షతన ఈ సమావేశాలు జరగనున్నాయి. ఈ మేరకు ఓ షెడ్యూల్‌ను ప్రకటించారు. డిసెంబర్ 4వ తేదీన వరంగల్ నిజామాబాద్, డిసెంబర్ 5న కరీంనగర్ నల్గొండ, డిసెంబర్ 6న రంగారెడ్డి ఆదిలాబాద్, డిసెంబర్ 7న హైదరాబాద్ ఖమ్మం, డిసెంబర్ 8న మెదక్ మహబూబ్‌నగర్ జిల్లాల్లో కవిత పర్యటనలు ఉండనున్నాయి.



## యంగ్ లీడర్.. పాలకుర్తి ఐలమ్మ

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డిపై సీఎం రేవంత్ ప్రశంసలు
- నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎంను కలిసిన ఎమ్మెల్యే
- త్వరలో నిధులు మంజూరు చేస్తానని హామీ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
యంగ్ లీడర్, పాలకుర్తి ఐలమ్మ అంటూ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసలతో ముంచెత్తారు. సోమవారం నాడు నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి సీఎం రేవంత్‌ను కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అక్కా బాగున్నావా.. అంటూ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డిని అప్యాయంగా పలకరించారు. అనంతరం యంగ్ లీడర్ అంటూ సంభోదిస్తూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం.. సంక్షేమం కోసం చేయూతను అందించాలని అదేవిధంగా పెండింగ్ లో ఉన్న పనులు, రైతుల రుణ మాఫీ, కెనాల్ కాలువలు, పూర్తి రోడ్ల మరమ్మత్తులు, నియోజకవర్గ మార్కెట్ ల అభివృద్ధికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విజ్ఞప్తి మేరకు కావాల్సిన నిధులు త్వరలో మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

# అప్పుడు రజినీ.. ఇప్పుడు గజినీ..

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
సీఎం రేవంత్ రెడ్డి నిజస్వరూపం బయటపడుతోందని.. ఆయన డబుల్ స్టాండర్డ్ నిన్న ఒక్క మాట నేడు ఒక్క మాట రేపు ఒక్క మాట మాట్లాడుతాడని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. రెండు నాలుకుల మనుషులు ఉంటారని.. వారి గురించి పెద్దగా పట్టించుకోరని, కానీ చాలా ప్రమాదకరమన్నారు. డబుల్ స్టాండర్డ్‌లో రేవంత్ రెడ్డి పీహెచ్‌డీ చేశారని.. మూడో స్టాండర్డ్‌ని చెప్పగల నేర్పరి అని ఎద్దేవా చేశారు. ఒక్క పార్టీలో ఉంటూ మరో పార్టీ నాయకురాలను బలిదేవత అంటాడు.. తరవాత అదే పార్టీలోకి వచ్చి దేవత అంటాడని విమర్శించారు. మూడు పంటలకు రైతు బంధు ఇవ్వాలని గతంలో అడిగి.. ఇప్పుడు మొత్త ఎగ్గొట్టాడని ఫైర్ అయ్యారు. దొంగే దొంగ అన్నట్టు ఉందని.. రైతుబంధుని ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు కేసీఆర్ మీద నెడుతున్నాడని అన్నారు. "నిజమైన రైతుబంధు కేసీఆర్. రైతుబంధు, రైతు బీమా రూ.80 వేల కోట్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది. ఆ రోజు కేసీఆర్ గారి ప్రభుత్వం ఏ పేద బిడ్డ దసరా పండగ పూట పాత చీర కట్టుకోవద్దని.. చేనేతలకు ఉపాధి కలిపించినట్లు ఉంటుందని చీరలు ఇచ్చే వారు. పండుగ పూట ఆడ పిల్లలను మోసం చేశారు. రేవంత్ రెడ్డి ఈ రోజు ప్రారంభించే కోకో కోల్ కంపెనీ కూడా కాళేశ్వరంలో భాగమే. సోనియా గాంధీని బలి దేవత అన్నాడు. మూడు రంగుల పార్టీలోకి వచ్చిన తరవాత దేవత అంటున్నాడు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ మారిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపండి అన్నాడు. ఇప్పుడు ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాడు. శిలా ఫలకాలపై ఫోటోలు పెట్టుకుంటున్నాడు రేవంత్ రెడ్డి. ఎక్కడ చూసినా నిర్భంధాలు.. లగచర్లను టెర్రరిస్ట్‌లాగా చేసినావు. సంధ్య గారు వెళితే అక్కడ వారిని అరెస్ట్ చేశావు. ప్రశ్నస్తే దాడులు, ప్రజాస్వామ్య ఖునీ చేస్తున్నాడు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నక్సలైట్స్ ఉంటే బాగుండు అన్నాడు. ఇప్పుడు ఎన్‌కౌంటర్లు చేస్తున్నాడు. ఇది మూడో ఎన్‌కౌంటర్. లెఫ్ట్ పార్టీ వాళ్లు వెళితే ఫార్మా నోటిఫికేషన్ రద్దు చేయాలని వెళితే ఎవరు చెప్పారు అని అన్నాడు. ఇప్పుడు ఫార్మా నోటిఫికేషన్ రద్దు చేశాడు. రేవంత్ రెడ్డి అపరిచితుడు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రజినీ.. ఇప్పుడు గజినీ అన్నట్లు ఉంది వ్యవహారం. మోసం చేయడం మాకు అలవాటు.. మోసపోవడం ప్రజలకు అలవాటు అన్నాడు. రేవంత్ రెడ్డి మోసాన్ని ప్రజలకు చూపించాలనేది నా ప్రయత్నం. ప్రజలు చాలా కోల్పోయారు." అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. అధికారం కోసం ఏక్ పోలీసు.. తర్వాత నో పోలీసు అని రేవంత్ అంటున్నాడు.. బెల్ట్ షాపుల వల్ల సంసారాలు నాశనం అవుతున్నాయి. ఇప్పుడేమో పల్లెలు తాగాలి.. ఖజానాలు నిండాలనే ధోరణితో విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు అనుమతి ఇస్తున్నారని రేవంత్ అరాచకాలపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం, కూలిపోవడం జరిగిపోయిందని రేవంత్ వ్యాఖ్యానిస్తే.. కానీ ఆయన మంత్రివర్గంలో ఉన్న కొండా సురేఖ రంగ నాయక సాగర్ ద్వారా నీళ్లు విడుదల చేసిందని హరీశ్‌రావు గుర్తు చేశారు. టీడీపీలో ఉన్నప్పుడు సోనియా గాంధీ బలి దేవత అని అన్నడు. ఇప్పుడేమో సోనియమ్మ మా అమ్మ.. నాలుగు కోట్ల తెలంగాణ బిడ్డలకు కన్నతల్లి అని అంటుండని హరీశ్ రావు మండిపడ్డారు.



# మరో 10 ఏళ్లు మాదే అధికారం

మొదటిపేజీ తరువాయి
ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యి ఒక్క ఏడాదిలోనే ప్రజలకు ఉపయోగపడేలా అన్ని రంగాల్లో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టామని అన్నారు. విద్యా, ఆరోగ్య రంగాలను బలోపేతం చేసేందుకు.. ఉపాధ్యాయ నియామకాలు చేపట్టామని, పాఠశాలల నిర్వహణ ఏజెన్సీలకు అప్పగించామని, ఆసుపత్రులలో పడకల సంఖ్య పెంచామని, వైద్య శాఖలో ఎన్నడూ లేనంతగా వైద్యుల, నర్సుల నియామకాలు పూర్తి చేశామని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేశామని, వచ్చే సంక్రాంతి తర్వాత రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని తెలిపారు. సన్నవడ్లు పండిస్తే రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించామని.. రానున్న పదేళ్ళ కాలంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని.. ఈ పదేళ్ళ కాలంలో బోనస్ కొనసాగిస్తామని ప్రకటించారు. ఎవ్వరు ఎంత భయపెట్టినా మీరు సన్నవడ్లు పండించడానికి వెనుకాడాల్సిన పని లేదని ధైర్యం చెప్పారు. గత పాలకులు వరి వేస్తే ఉరి అన్నారని, కాని వారి పండిస్తే బోనస్ ఇస్తామని తాము అంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ఏడాది దేశంలోనే తెలంగాణ రికార్డ్ స్థాయిలో వరి ధాన్యాన్ని పండించిందని వెల్లడించారు. ఉత్సవాలలో భాగంగా.. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ మార్గ్ లో హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ లో 213 అంబులెన్స్ లకు సీఎం పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం 28 పారామెడికల్, 16 నర్సింగ్ కాలేజీలను, 33 మైత్రి ట్రాన్స్ జెండర్ల క్లినిక్స్ ను వర్చువల్ గా ప్రారంభించారు.

**విద్య, వైద్యమే మా ప్రాధాన్యత**
"ఏడాదిలోనే 14వేల మందిని వైద్య ఆరోగ్య శాఖలో నియమించడం ఒక చరిత్ర. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిది వైద్య కళాశాలలలు ఇచ్చి ఎలాంటి వసతులూ కల్పించలేదు. దేశంలోనే అత్యధిక డాక్టర్లను అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. గత పదేళ్ల పాలనను మీరు ప్రత్యక్షంగా చూశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత విద్య, వైద్యం. 6500 మందిని వైద్యారోగ్యశాఖలో నియమించాలని నిర్ణయించాం. బీఆర్ఎస్ పాలనలో బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగ నియామకాల్లేవు. ఉద్యోగ పరీక్షలు నిర్వహించినా.. పేపర్ లీక్‌ను అరికట్టలేకపోయారు" అని సీఎం విమర్శించారు.

**ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. ఉద్యోగాలిచ్చాం**
"కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఉద్యోగాలు ఊడితేనే.. యువతకు ఉద్యోగాలు వచ్చాయి. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 50వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇస్తే.. పరీక్షలు షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని యువత నమ్ముతోంది. పరీక్షలు వాయిదా వేస్తూ పోతే.. మీ విలువైన యుక్త వయసు వృథా అవుతుంది. మన భవిష్యత్తు 21 నుంచి 35 ఏళ్ల లోపు మీరు చేసే పనులే నిర్ణయిస్తాయి. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఉద్యోగాలు ఇచ్చాం.. ఇదీ మా చిత్తశుద్ధి. గతంలో ఆర్‌ఎంపీ డాక్టర్‌ను, తహసీల్దార్‌ను టీజీపీఎస్సీ సభ్యులుగా నియమించారు. పునరావాస కేంద్రాలుగా పబ్లిక్ సర్వీస్ కమిషన్లను మార్చేశారు. చిన్న ఉద్యోగి పెద్ద పెద్ద ఉద్యోగులను నియమించలేరుగా? పబ్లిక్ సర్వీస్ ఉద్యోగాల గురించి పూర్తి అవగాహన ఉన్న అధికారులే సక్రమంగా పరీక్షలు నిర్వహిస్తారు. జిల్లాకో మెడికల్ కళాశాల, నియోజకవర్గానికో 100 పడకల ఆస్పత్రి ఇస్తామన్నారు.. ఇవ్వలేదు.

**త్వరలో గ్రూప్–1 నియామక పత్రాలు**
త్వరలోనే గ్రూప్ 1 ఉద్యోగాల నియామకపత్రాలు అందజేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. "563 మంది గ్రూప్ 1 అధికారులను తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములను చేయబోతున్నాం. చిన్న ఆరోపణ లేకుండా టీజీపీఎస్సీ పని చేస్తోంది. దీన్ని రాజకీయ పునరావాసంగా మార్చదల్చుకోలేదు. అందుకే సీనియర్ ఐఏఎస్ బుర్రా వెంకటేశంను టీజీపీఎస్సీ ఛైర్మన్‌గా నియమించాం" అన్నారు.



# లారీ రూపంలో దూసుకొచ్చిన మృత్యువు

- రంగారెడ్డి జిల్లా ఆలూరు స్టేజీ వద్ద బీభత్సం
- ఆరుగురు దుర్మరణం.. 20 మందికి తీవ్ర గాయాలు
- మృతులు, గాయపడ్డవారంతా చిరు వ్యాపారులే
- పలువురి పరిస్థితి విషమం
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- ఘటనపై విచారం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
రోడ్డుపక్కన కూరగాయలు, పండ్లు పెట్టుకుని కడుపుకోసుకునే చిరు వ్యాపారులపైకి లారీ రూపంలో మృత్యువు దూసుకొచ్చింది. ఆరుగురిని పొట్టన పెట్టుకోవటమే కాదు.. 20 మందికి పైగా చిరు వ్యాపారులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాదకర ఘటన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ఆలూరు గేటు వద్ద చోటుచేసుకుంది. లారీ టైర్ల కింద నలిగిపోయిన మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోగా.. కాళ్లూ చేతులు విరిగిపోయి ఆర్తనాదాలతో ఘటనా స్థలిలో భీతావహ వాతావరణం నెలకొంది. వివరాల్లోకి వెళితే.. రంగారెడ్డి జిల్లాలో ఓ లారీ బీభత్సం సృష్టించింది. రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముకునేవారి పైకి దూసుకెళ్లి.. బీద బతుకులను ఛిద్రం చేసింది. ఈ ఘటన చేవెళ్ల మండలం ఆలూర్ గేటు వద్ద జరిగింది. ఈ ఘటనలో రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముకునే ఆరుగురు చిరువ్యాపారులు మృతి చెందగా.. 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఘటనా స్థలంలో లారీ టైర్ల కిందపడి.. కాళ్లూ చేతులు విరిగి బాధితులు ఆర్తనాదాలతో, కూరగాయలు పండ్లు చెల్లాచెదురుగా పడిపోయి రక్తపు మరకలతో భీతావహ పరిస్థితి నెలకొంది.

సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని.. ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు. ప్రమాద సమయంలో రోడ్డు పక్కన సుమారు 50 మందికి పైగా.. కూరగాయలు, పండ్లు అమ్ముకునే చిరు వ్యాపారులు ఉన్నట్టు తెలుస్తోంది. అయితే.. చూస్తుండగానే అతి వేగంతో ఓ లారీ వ్యాపారులపైకి దూసుకొచ్చింది. వ్యాపారులను తొక్కుకుంటూ వెళ్లి.. చెట్టును ఢీకొట్టటంతో లారీ ఆగిపోయింది. ఈ క్రమంలో లారీ డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోగా.. స్థానికుల సహాయంతో బయటకు తీశారు. బయటకు తీసిన తర్వాత ఆ డ్రైవర్ పారిపోయాడు. అయితే.. లారీకి బ్రేకులు ఫెయిల్ అయ్యాయా.. లేదా అతివేగంతో రావటం వల్ల కంట్రోల్ చేయలేకపోవటం వల్ల జరిగిందా.. లేదా లారీ డ్రైవర్ మద్యం సేవించి ఉన్నాడా..? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే.. బ్రేకులు ఫెయిల్ కావటం వల్లే.. ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. ప్రమాదంలో.. ఆరుగురు వ్యాపారులు అక్కడికక్కడే ప్రాణాలు వదిలినట్టు తెలుస్తుండగా.. మరో నలుగురి పరిస్థితి తీవ్ర విషమంగా ఉనట్టు సమాచారం. మృతుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. మృతదేహాలను ఆస్పత్రికి తరలిస్తున్నారు. అయితే.. లారీ ఎక్కడి నుంచి వస్తుంది..? ఏ ప్రాంతానికి చెందినది అన్న విషయాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని.. వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

# నగర శివార్లలో పరువు హత్య..

మొదటిపేజీ తరువాయి
పడిపోవడంతో వెంటనే వెళ్ళి తనతో తెచ్చుకున్న వేట కొడవలి, కత్తితో నరికి దారుణంగా చంపాడు. పరమేష్ దాడిలో తీవ్రంగా గాయపడిన నాగమణి అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. కాగా, నాగమణి నెలరోజుల క్రితం యాదగిరి గుట్ట వద్ద ప్రేమ వివాహం చేసుకుంది. కులాంతర వివాహాన్ని జీర్ణించుకోలేని తమ్ముడు పరమేష్ కిరాతకుడిగా మారి సొంత అక్కనే చంపడం స్థానికంగా కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు తెలిపారు. కానిస్టేబుల్ నాగమణి మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

**హత్యకు కారణం ఆస్తి తగాదాలు..?**
ఇబ్రహీంపట్నం మండలంలోని రాయపోల్ గ్రామానికి చెందిన కొంగర పద్మ, రమేష్ అనే దంపతులకు ముగ్గురు సంతానం. ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నారు. తమ చిన్న కూతురు నాగమణి, అదే గ్రామంలోని ఎస్సీ కులానికి హంసమ్మ, సత్తయ్య అనే దంపతుల కుమారుడైన శ్రీకాంత్ ను ప్రేమించి వివాహం చేసుకున్నారు. తాను కులాంతర వివాహం చేసుకున్న నేపథ్యంలో తన కుటుంబం నుంచి ప్రాణహాని ఉందని నాగమణి ఇబ్రహీంపట్నం పోలీసులకు వివాహం చేసుకున్న సందర్భంగా ఫిర్యాదు చేసింది. ఆ సందర్భంగా ఇరు కుటుంబాలను పోలీస్ స్టేషన్ పిలిపించి ఇబ్రహీంపట్నం పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎవరి దారిలో వారు ఉండాలని సూచించారు. అయితే అప్పుడే నాగమణి పేరు మీద ఉన్న ఎకరం భూమిని సైతం నాగమణి సోదరుడైన కొంగర పరమేష్ తన పేరుతో రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేయడంతో ఆ భూమిని సైతం తన తమ్ముడికి రిజిస్ట్రేషన్ చేసింది. భవిష్యత్తులో కూడా తన తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తుల్లో భాగం ఉంటుందని కేసులు వేయడం గానీ, ఆస్తి అడగడం గానీ జరగవద్దని ఆ సందర్భంగా కొంగర పరమేష్ అక్కను హెచ్చరించారు. ఆ నేపథ్యంలో ఇరువురి మధ్య మాటమాట పెరిగినట్లు కూడా పోలీసులు చెబుతున్నారు. అవసరమైతే కోర్టు ద్వారా తన ఆస్తిని తీసుకుంటానని ఆ సందర్భంగా నాగమణి తన సోదరుడైన పరమేశ్ కు కూడా ఖరాకండిగానే చెప్పినట్లు తెలుస్తోంది.

**అనుకున్నట్టుగానే నా భార్యను చంపేశారు : నాగమణి భర్త**
చనిపోయిన నాగమణి భర్త శ్రీకాంత్ మీడియాతో మాట్లాడుతూ.. గత 8 సంవత్సరాలుగా నాకు నాగమణికి మధ్య ప్రేమ కొనసాగుతుంది. మా ప్రేమ విషయం తెలిసి ఇంట్లో వాళ్ళు నాగమణిని పట్టించుకోవడం మానేశారు. 2021లో ఆమెకు కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చింది. అంతకుముందు నాలుగు సంవత్సరాలు హైదరాబాద్‌లో హాస్టల్‌లోనే ఉండింది. ఆ సమయంలో తానే ఆమెకు కావలసిన అవసరాలు తీర్చి చదివించాను. కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాక కుటుంబ సభ్యులు ఆమెకు దగ్గరయ్యారు. నవంబర్ 10వ తేదీన యాదగిరిగుట్టలో పెళ్లి చేసుకున్నాం. పెళ్లి చేసుకున్న వెంటనే పోలీస్ స్టేషన్‌లో తమకు ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేశాం. మేము పెళ్లి చేసుకున్నప్పటి నుంచి మమ్మల్ని చంపుతామని కుటుంబ సభ్యుల బెదిరిస్తూ వచ్చారు. ఈరోజు అనుకున్నట్టే నా భార్యను వాళ్ల తమ్ముడు చంపేశాడు. రాయపోల్ నుండి హయత్‌నగర్ బయలుదేరే ముందు నాకు ఫోన్ చేసింది. మా తమ్ముడు నన్ను చంపేస్తున్నాడు అంటూ భయంతో మాట్లాడింది. ఆ తరువాత ఫోన్ కట్ చేసింది. వెంటనే మా అన్నయ్యకు విషయం చేరవేశాను.. ఆయన అక్కడికి వెళ్లే లోపే రక్తపు మడుగులో నాగమణి కొట్టుకుంటోంది" అంటూ శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు.

# బెయిల్ వచ్చిన మర్నాడే మంత్రి పదవా?

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
బెయిల్‌పై విడుదలైన సెంథిల్ బాలాజీ.. కొన్ని గంటల్లోనే తమిళనాడు ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యత చేపట్టడంపై సుప్రీం కోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. అసలు అక్కడ ఏం జరుగుతోందని ప్రశ్నించింది. బాలాజీకి బెయిల్ మంజూరు చేస్తూ ఇచ్చిన తీర్పును రీకాల్ చేయాలంటూ దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. డీఎంకే నేత సెంథిల్ బాలాజీ బెయిల్‌పై విడుదలైన మరుసటి రోజే కేబినెట్ మంత్రిగా ప్రమాణం చేశారు. ఈ నిర్ణయం సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందంటూ పిటిషన్ దాఖలైంది. దీనిపై సుప్రీం విచారణ చేపట్టింది. "బెయిల్‌పై విడుదలైన కొన్ని గంటల్లోనే ఆయన మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం సెంథిల్ కేబినెట్ లో మంత్రి కాబట్టి.. సాక్షులు కచ్చితంగా ప్రభావితం అవుతారనే సందేహాలు వస్తాయి. అసలు అక్కడ ఏం జరుగుతోంది..?" న్యాయస్థానం ప్రశ్నించింది. 'బెయిల్ మంజూరు విషయంలో మేము సరైన నిర్ణయమే తీసుకున్నాం. అతడి బెయిల్‌ను రద్దు చేయడం గురించి విచారణ జరిపేది లేదు. కానీ, సాక్షులు ప్రభావితం అవుతారనే అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటాం. దీనిపై విచారణ జరుపుతాం" అని సుప్రీం స్పష్టం చేసింది. తదుపరి విచారణను డిసెంబరు 13కు వాయిదా వేసింది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
03.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



vishalabharathi Telugu Daily

### కొట్టుకుపోయిన బస్సులు, కార్లు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:ఆదివారం పుదుచ్చేరి సమీపంలో తీరాన్ని తాకిన ఫెంగల్ తుఫాన్ ప్రభావానికి తమిళనాడు ను భారీ వర్షాలు, వరదలు ముంచెత్తాయి. తమిళనాడులోణి పుదుచ్చేరి, కృష్ణగిరి జిల్లాలు దారుణంగా దెబ్బతిన్నాయి. ఉత్తంగిరిలో 14 గంటలకు పైగా భారీ వర్షాలు కురిశాయి. ఈ వర్షాల దెబ్బకు ఉత్తంగిరి బస్‌స్టాండులో బస్సులు, కార్లు వరద ప్రవాహానికి కొట్టుకుపోయాయి. తమిళనాడు వ్యాప్తంగా ఏడు వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. 147 శిబిరాల్లో వారికి ఆశ్రయం కల్పించామన్నారు. పుదుచ్చేరి కృష్ణానగర్ లోని కొన్ని ప్రాంతాల్లో నీటిమట్టం దాదాపు ఐదు అడుగులకు పెరిగింది. దాదాపు 500 ఇళ్ల లోని నివాసితులు వరదల్లో చిక్కుకున్నారు వీరిలో 100 మందికి పైగా ప్రజలను ఆర్మీ రక్షించిందని అధికారులు తెలిపారు.



# రైతుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం

- శ్రీనివాస్ గౌడ్

**ఆమనగల్లు,విశాలభారతి:**

రైతుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తూన్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని టిపిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాల అమలులో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలోని మైసిగండి గ్రామంలో నాల్గవ విడత రుణమాఫీ కావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం



సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రభుత్వ అందిస్తున్న చేయూత తో రైతులు కష్టాల నుంచి వైదొలిగి రాష్ట్రంలో పంటల సాగు గణనీయంగా పెరిగిందన్నారు.. రైతులను రాష్ట్ర ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు.కాంగ్రెస్ ఈ కార్యక్రమం లో పార్టీ అధ్యక్షుడు బిచ్య నాయక్, కడ్తాల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హీరాసింగ్ నాయక్, మైసిగండి మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్, మాజీ వార్డు సభ్యుడు కే తులసిరామ్, స్టాలిన్,కిషన్, వినోద్,రమేష్,సుధీర్,చత్రు,రమ్మీ,సుమన్, లాల,లోటారా,నరేష్, అమర్ సింగ్,రాము, సునీల్ కుమార్,మల్లేష్,చందులాల్,చిన్న, విజయ్ పాల్గొన్నారు.



## కేజీబీవీ హాస్టల్ ను పరిశీలించిన భీమ్‌గల్ కాంగ్రెస్ నాయకులు

**బాల్కొండ,విశాలభారతి**

భీమ్‌గల్ మండల కేంద్రంలోని కేజీబీవీ హాస్టల్ ను భీమ్‌గల్ మండలం కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కేజీబీవీ ఇన్చార్జ్ టీచర్ అనురాధ కు సూచించారు.ఎప్పటికప్పుడు కిచెన్ గదిని,ఫుడ్ స్టోర్ రూంను పరిశుభ్రంగా ఉంచుకోవాలిని తెలిపారు.పరిశుభ్రత పాటిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవుని అన్నారు. అనంతరం విద్యార్థుల కోసం తయారు చేసిన భోజనాని తిని,ఇలాగే ప్రతి రోజు విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జె.జె నర్సయ్య,ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనంతరావు,బిసి సెల్ అధ్యక్షుడు కొరడి రాజు,డిసిసి డేలిగేట్ రమేష్,జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు వాక మహేష్,నాయకులు మల్లెల లక్ష్మణ్,నల్లూరి శ్రీనివాస్,రావుట్ల నవీన్ పాల్గొన్నారు.



## మాజీ మేయర్ను కలిసిన టీడీపీ నాయకులు

**ఆమనగల్లు,విశాలభారతి :**

మాజీ మేయర్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డిని సోమవారం టీడీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో టీడీపీలో చేరుతున్న ఆయనకు వారు స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. రాష్ట్ర టీడీపీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి యాదిలాల్ నాయకులు సత్యం, నరసింహ, పద్మనాభం, పంచాక్షరి పాల్గొన్నారు.



## చౌక్కయ్య గుట్ట ఎక్కిన శ్రీ వేంకటేశ్వర స్వామీ

**బాల్కొండ,విశాలభారతి:**

భీమ్‌గల్ పట్టణంలోని బొదిరె గల్లి ఆధ్వర్యంలో చౌక్కయ్య గుట్ట బ్రహ్మోత్సవాలు రెండు రోజుల నిర్వహిస్తున్నారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు సోమవారం శ్రీ వేంకటేశ్వర స్వామి ఎదుర్కోలు ఘనంగా నిర్వహించారు.ఉదయం గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం నుండి సుందరంగా అలంకరించిన రథంలో స్వామి వారిని పట్టణంలోని భక్తులు డప్పులచప్పులతో,భాజ భజంత్రీల నడుమ మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ ఊరేగింపుగా చౌక్కయ్య గుట్ట గర్భాలయానికి స్వామి వారిని చేర్చారు. నేడు స్వామి వారి కళ్యాణ మహోత్సవం, జాతర,అన్నదానం నిర్వహిస్తారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను జయప్రదం చేసి స్వామివారి అనుగ్రహం పొందాలని బొదిరె గొల్లి సంఘం సభ్యులు ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బొదిరె గొల్లి సంఘం సభ్యులు,అలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచాలి

మొదటిపేజీ తరువాయి

మావోయిస్టులను కస్టడీలోకి తీసుకున్నారని, చిత్రహింసలకు గురిచేసి కాల్చిచంపారని న్యాయస్థానానికి తెలిపారు. మావోయిస్టుల మృతదేహాలపై తీవ్ర గాయాలు ఉన్నాయని న్యాయవాది కోర్టులో వాదించారు. కనీసం వారి మృతదేహాలను కుటుంబ సభ్యులకు చూపించకుండా పోస్టుమార్టం చేశారన్నారు. ఎన్‌హెచ్‌ఆర్సీ నిబంధనలకు విరుద్ధంగా మావోయిస్టుల పట్ల పోలీసులు వ్యవహరించారని హైకోర్టుకు తెలిపారు. అనంతరం ప్రభుత్వం తరపు న్యాయవాది వాదిస్తూ, పోలీసులు భద్రత దృష్ట్యా మృతదేహాలను ఆసుపత్రికి తరలించామని కోర్టుకు తెలిపారు. కేఎంసీ వైద్య నిపుణుల ఆధ్వర్యంలోనే పోస్టుమార్టం నిర్వహించారని స్పష్టం చేశారు. పోస్టుమార్టం ప్రక్రియను మొత్తం వీడియో తీశారని పేర్కొన్నారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచాలని పోలీసులకు ఆదేశాలిచ్చింది. అలాగే మృతదేహాలను కుటుంబ సభ్యులకు, బంధువులకు చూపించాలని తెలిపింది. ఈ విషయంపై తదుపరి విచారణను నేటికి వాయిదా వేసింది హైకోర్టు.

**బూటకపు ఎన్‌కౌంటర్ కాదు: డీజీపీ**

మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై డీజీపీ జితేందర్ రెడ్డి స్పందించారు. మావోయిస్టులపై విషపదార్థాలు ప్రయోగించారనేది దుష్ప్రచారమని అన్నారు. మావోయిస్టులు స్పృహకోల్పోయాక కాల్పులు జరిపామనడం అవాస్తమని తెలిపారు. వారు అత్యాధునిక ఆయుధాలతో పోలీసులపై కాల్పులు జరిపారని వివరించారు. పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులపై మావోయిస్టులు కాల్పులు జరపడంతో, పోలీసులు ఎదురు తిరిగి కాల్పులు జరపడంతో ఏడుగురు మావోయిస్టులు మరణించారని వెల్లడించారు. హైకోర్టు, ఎన్‌హెచ్‌ఆర్సీ సూచనల మేరకు శవపరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఎన్‌కౌంటర్ కేసు దర్యాప్తు అధికారిగా వేరే జిల్లా డీఎస్పీని నియమించినట్లు డీజీపీ జితేందర్ ప్రెస్ నోట్‌లో వివరాలు వెల్లడించారు.




## పోలీస్ విధులు చాలా ప్రత్యేకమైనవి

- ప్రజలకు సేవలు అందించడానికి పోలీసు ఉద్యోగం చక్కని అవకాశం
- లక్ష్యాలు, సవాళ్లతో కూడినది పోలీస్ ఉద్యోగం
- లక్ష్యం తో పనిచేసి సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలి
- క్రిమినల్స్ పట్ల కఠినంగా ఉండాలి
- సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్,ఎస్పీ సూర్యాపేట జిల్లా

**సూర్యాపేట, విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పోలీసు రిక్రూట్మెంట్ నందు ఉద్యోగం పొంది 9 నెలల శిక్షణ పూర్తి చేసుకొని 281 మంది నూతన కానిస్టేబుల్స్ జిల్లాకు వచ్చారు. ఇందులో 197 మంది సివిల్ కానిస్టేబుల్స్, 84 మంది ఏఆర్ కానిస్టేబుల్స్ ఉన్నారు. జిల్లాకు వచ్చిన 281 మంది నూతన కానిస్టేబుల్ లకు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల ఎస్వీ డిగ్రీ కళాశాల ఆడిటోరియం నందు జరిగిన సమావేశంలో విధుల నియామక పత్రాలను, పోలీస్ స్టేషన్ నియామక పత్రాలను అందించారు. నియామక పత్రాలు పొందిన నూతన కానిస్టేబుల్ లకు ఎస్పీ శుభాకాంక్షలు తెలిపి విధుల నిర్వహణకు సంబంధించి పలు కీలక సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. సివిల్ విభాగంలో పురుషులు 129 మంది, మహిళలు 68 మంది,ఏఆర్ విభాగంలో పురుషులు 65 మంది, మహిళలు 19 మంది ఉన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో పోలీసు విధులు అనేవి చాలా ప్రత్యేకమైనవి, ఇతర శాఖల విధులతో పోలిస్తే పోలీసు డ్యూటీ క్లిష్టమైనది, సవాళ్లతో, లక్ష్యాలతో కూడినది అన్నారు. విధుల నిర్వర్తించే సమయంలో సమాజం దృష్టి పోలీసు సిబ్బందిపై ఉంటుంది కావున చక్కని యూనిఫాం లో క్రమశిక్షణతో, బాధ్యతగా, ఆదర్శంగా విధులు నిర్వర్తించాలని, ప్రజలతో మర్యాదగా మాట్లాడాలని తెలిపినారు. ప్రజలకు సేవలు అందించడానికి పోలీసు ఉద్యోగం మంచి మార్గం అన్నారు. క్రిమినల్స్ పట్ల కఠినంగా వ్యవహరిస్తూనే సాధారణ ప్రజలతో స్నేహపూర్వక వాతావరణం కలిగి ఉండాలని ఆదేశించారు. సమస్యలతో బాధితులు పోలీసు స్టేషన్ కు వస్తారు అలాంటి వారికి ధైర్యం, భరోసా కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమం నందు ఆర్మ్‌డ్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న విధంగా క్రమశిక్షణతో ఉంటూ విధులు నిర్వర్తించాలి, సమయానికి విధులకు చేరుకోవాలి, ఏదైనా సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమం నందు ఏఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, ఏ ఆర్ డిఎస్పి నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, ఆర్మ్‌డ్ ఇన్స్పెక్టర్స్ లు నారాయణ రాజు, నరసింహ, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఆర్ఎస్ఐలు సురేష్, అశోక్, అన్వర్, నూతన కానిస్టేబుల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో.. జీఎస్టీ బాదుడే..

మొదటిపేజీ తరువాయి

ప్రతిపాదించింది. అలాగే దుస్తులపై పన్ను రేట్లను హేతుబద్ధీకరించాలని నిర్ణయించినట్టు ఓ అధికారి తెలిపారు. తాజా నిర్ణయం ప్రకారం.. రూ. 1,500 వరకు ఉండే రెడీమేడ్ దుస్తులపై 5 శాతం, రూ. 1,500 నుంచి రూ. 10,000 మధ్య ఉండే వాటిపై 18 శాతం జీఎస్టీ విధించనున్నారు. రూ. 10 వేల కంటే ఎక్కువ ధర ఉన్న వాటిపై 28 శాతం పన్ను ఉంటుంది. మొత్తంగా 148 రకాల వస్తువులపై పన్ను రేట్లను సర్దుబాటు చేయాలని జీఓఎం జీఎస్టీ కౌన్సిల్‌కు ప్రతిపాదించాలని నిర్ణయించింది. దీనివల్ల జీఎస్టీ రాబడిపై సానుకూల ప్రభావం ఉంటుందని అభిప్రాయపడింది. ఈ ప్రతిపాదనలపై డిసెంబర్ 21న కేంద్ర ఆర్థిక మంత్రి అధ్యక్షతన జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో చర్చించనున్నారు. అనంతరం జీఎస్టీ రేట్ల మార్పులపై కౌన్సిల్ తుది నిర్ణయం తీసుకుంటుంది. అయితే, ఈసారి పొగాకు సహా ఇతర ఉత్పత్తులపై పన్నును ప్రత్యేకంగా 35 శాతం పరిధిలో ఉంచాలని జీఓఎం ప్రతిపాదించింది. ప్రస్తుతానికి 5, 12, 18, 28 శాతం వంటి నాలుగు శ్లాబ్‌లు ఉండగా, కొత్తగా 35 శాతం శ్లాబ్‌ను ప్రతిపాదించిందని ఓ అధికారి తెలిపారు.



## ప్రజావాణి లో వచ్చే ప్రతి అర్జీ ని పరిష్కరించాలి

- ప్రజావాణికి 72 దరఖాస్తులు.
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, విశాలభారతి:**

ప్రజావాణి లో వచ్చే ప్రతి దరఖాస్తుని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేచించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) పి. రాంబాబు తో కలసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తు లు వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖ అధికారులకు సూచించారు. ఆయా శాఖలలో ఇప్పటి వరకు ఉన్న పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో ఆగష్టు30 నుండి సెప్టెంబర్ మొదటి వారం వరకు సంభవించిన తుఫాన్ వలన నష్టపోయిన వివిధ శాఖలకు సంబంధించిన ఆస్తులకు నష్ట పరిహారం చెల్లించు నిమిత్తం విపత్తు నివారణ కమిటీ మంగళవారం జిల్లాకు వస్తున్న సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించిన అనగా ఆర్ అండ్ బి రోడ్లు, పంచాయతీరాజ్ రోడ్లు, స్కూల్, కాలేజీ కస్తూర్బా విద్యాలయాల బిల్డింగ్స్, వ్యవసాయ శాఖ కు సంబంధించిన నష్టం,ఉద్యానవన శాఖ శాఖకు సంబంధించిన నష్ట వివరాలను ఆయా శాఖల అధికారులు రిపోర్టు తయారు చేసి నష్టం వివరాలను, వాటికి సంబంధించిన ఫోటోలను ఆల్బమ్ రూపంలో తయారు చేసి అందజేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి లో భూ సమస్య లపై 32 దరఖాస్తులు, ,డి. ఆర్. డి. ఓ 7, మున్సిపాలిటీ 4, డిపిఓ 1, డిఏఓ2, డిఎం.హెచ్. ఓ 3 ఇతర శాఖలకు సంబంధించి 23, మొత్తం 72 దరఖాస్తు లు అందాయని సంబంధిత శాఖలకు తదుపరి చర్యలకై పంపించటం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓ అశోక్, సిపిఓ ఎల్. కిషన్, డి డబ్ల్యూ ఓ నరసింహారావు , డిఎంహెచ్ఓ కోటాచలం, గిరిజన సంక్షేమ శాఖ అధికారి శంకర్,డిపిఓ నారాయణ రెడ్డి, పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు, డిఎఫ్ఓ సతీష్ వివిధ శాఖల అధికారులు, ఆర్జిదారులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ విశ్వనాథ స్వామి దేవాలయంలో ముగిసిన కార్తీక మాస పూజలు

**సూర్యాపేట, విశాలభారతి**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ రోడ్ లో గల అతి పురాతనమైన శ్రీ విశ్వనాథ స్వామి దేవాలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని గత నెల రోజులుగా జరుగుతున్న పూజలు సోమవారం పోలీ స్వర్గంతో ముగిశాయి. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. దేవాలయంలో నంది వాహనంపై శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేసి దేవాలయం చుట్టూ 21 ప్రదక్షణలు నిర్వహించారు. గత 30 రోజులుగా పూజలు అందుకున్న ఆకాశ దీపానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పరిసమాప్తి చేశారు. సోమవారం కావడంతో భక్తులు తెల్లవారుజాము నుండి పోటెత్తారు. ఈ కార్యక్రమంలో దేవాలయం సహాయ అర్చకులు వలివేటి సాగర్ శర్మ, సిబ్బంది సతీష్, శివ స్వాములు, అయ్యన్న సైదులు, సాయి రెడ్డి, మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

మంగళవారం,
03.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

- సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో ర్యాలీ

**ఆర్మూర్, విశాల భారతి**

మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దని హ్యూమన్ రైట్స్ ఉత్తర తెలంగాణ ఇంచార్జ్ డాక్టర్ సామ పండరి తెలిపారు. యువతకు, విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ విద్యార్థుల చేత సోమవారం నందిపేట మండలం వెల్మల్ జిల్లా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాల భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ ఇన్చార్జి చైర్మన్ డాక్టర్ సాప పండరి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత మత్తు పానీయాలకు, మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే తల్లిదండ్రులు తీవ్ర భాదను అనుభవిస్తారని అన్నారు. బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. క్రమశిక్షణ, సంస్కారం ఉన్నట్టయితే ఉన్నత శిఖరాలకు అధిరోహించడం అతిశయోక్తి కాదని తెలియజేశారు. వ్యసనాలకు ఆసక్తి చూపి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, లక్ష్యసాధన దిశలో ప్రయాణించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు 'మాదక ద్రవ్యాల నిర్మూలనఆత్మహత్యలను అరికడదాం' అనే అంశముపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు ప్రథమ బహుమతి శైని 10 వ తరగతి, ద్వితీయ బహుమతి గుల్ నస్రిన్ 9వ తరగతి, తృతీయ బహుమతి ఏ గంగోత్రి పదవ తరగతి బహుమతులను గెల్చుకోగా, వ్యాసరచన పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి కూడా ప్రోత్సాహకంగా, ప్రేరణగా,ఉండడానికి కన్సులేషన్ బహుమతులు ఎస్ జె డబ్ల్యు హెచ్ఆర్సి ప్రతినిధులు బహుమతులు అందజేశారు. పాఠశాల హెచ్ఎం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ఉపాధ్యాయ బృందమును ఆర్గనైజేషన్ ప్రతినిధులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కన్వీనర్ కటికె నరేష్, నందిపేట్ మండల చైర్మన్ బ్యాగరి సంజీవ్, నవీపేట్ మండలం ప్రెసిడెంట్ అంగరి దేవేందర్, గ్రామ యువకులు బండారి రజినీకాంత్, కుద్వాన్పూర్ గుండు రవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

**ఆర్మూర్,విశాలభారతి:**

ఆలూర్ మండలంలోని ఆలూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన సాయి చిన్నారి రాణీ ఇటీవల జరిగిన ఉమ్మడి జిల్లా ల జూనియర్ గర్ల్స్ హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఆలూరు జిల్లా పరిషత్ పీజీహెచ్ఎం, మండల విద్యాధికారి మేస నరేందర్ తెలిపారు. నవంబర్ 29 నుండి డిసెంబర్ ఒకటి వరకు ఆర్మూర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ లో పాల్గొన్నది. జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.



# ఘనంగా ఆరోగ్య ఉత్సవాలు

- వర్చువల్ విధానంలో నర్సింగ్ కళాశాల, మైత్రి క్లినిక్ ప్రారంభోత్సవం
- పాల్గొన్న జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**





ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మంగల్ పల్లి లో భారత్ ఇన్స్టిట్యూట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఆరోగ్య దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్వెంకటేశ్వర్ రావు, ఆర్డీఓ అనంత రెడ్డి, ఆదిభట్ల మున్సిపల్ ఛైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రజావిజయోత్సవాల్లో భాగంగా ఈ రోజు నర్సింగ్ కళాశాలను మెడికల్ కాలేజీప్రాంగణంలో ఏర్పాటు చేయడం శుభసూచకమనీ ఈ నర్సింగ్ కాలేజీ లోవిద్యార్థినిలకు కావలసిన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని ఆయన అన్నారు. తరచూ ఈ కళాశాలను సందర్శిస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఫ్యాకల్టీ పరంగా, ఇతర మెడికల్ ఎక్విప్మెంట్ సదుపాయాలను కూడా సమకూరుస్తామని అన్నారు. ఈ నూతన కాలేజీలో చేరి నర్సింగ్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకుకలెక్టర్ శుభాకాంక్షలు తెలియచేశారు. ముందుగా నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాల నూతన భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి, ఇబ్రహీంపట్నం తహశీల్దార్ సునీత, వైద్యారోగ్య శాఖ అధికారులు,నర్సింగ్ విద్యార్థులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



# ఆశ వర్కర్లకు పెండింగ్ డబ్బులు చెల్లించాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు

**కల్వకుర్తి, విశాల భారతి**

డిసెంబర్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సర్వే చేయాలని ఆశా వర్కర్లకు జిల్లా అధికారులు చెబుతున్నారని ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆపాలని లెప్రసీ పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు చెల్లించిన తర్వాతనే కొత్త సర్వేలు చేయించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. రెండు సంవత్సరాల లెప్రసీ పల్స్ పోలియో సర్వేల డబ్బులు ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని.. ఇట్టి విషయంపై కమిషనర్ ఆఫీస్ లో సంబంధిత అధికారులను యూనియన్ ఆధ్వర్యంలో అడిగితే రెండు సంవత్సరాల సర్వే డబ్బులు మేము రిలీజ్ చేశామని చెప్పడం జరిగిందని, బడ్జెట్ వివరాలతో కూడిన ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చినప్పటికీ వాటిని డీఎంహెచ్ఓ అధికారులను కలిసి పెండింగ్ లెప్రసీ సర్వే డబ్బులు చెల్లించాలని కోరితే దీనిపైన జిల్లా అధికారులు స్పందిస్తూ మాకు పైనుండి డబ్బులు రాలేదని ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చినంత మాత్రాన డబ్బులు ఇచ్చినట్టు కాదని, ఈ రెండింటి మధ్యన ఆశా వర్కర్లు రాష్ట్ర వ్యాప్తంగా గందరగోళానికి గురవుతున్నారని ఆంజనేయులు అన్నారు. సంవత్సరాల తరబడి చేసిన పనికి డబ్బులు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆశాలను మోసం చేస్తుందని, ఇప్పుడు మల్ల కొత్తగా లెప్రసీ సర్వే చేయాలని ఒత్తిడి చేయడం సమంజసం కాదని అన్నారు. కావున వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించి ఆశలను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంజుల, సుభద్ర, పద్మజ, సునీత, నిర్మల, నాగమణి, హుస్సేనమ్మ ,సునీత తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ నేతలపై కేసులు బనాయించడం సిగ్గుచేటు

- ఈ నెల 7 నుండి రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్వీ "గురుకులాల బాట" కార్యక్రమం
- ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్వీ అధ్యక్షుడు నిట్టు జగదీశ్వర్

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**



గురుకులాల్లోని విద్యార్థుల సమస్యలపై అధ్యయనం చేసి నివేదికను సిద్ధం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,మాజీ బీసీ సభ్యులు ఆంజనేయులు గౌడ్, ఎర్రోళ్ల శ్రీనివాస్ బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ లపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటని బీఆర్ఎస్వీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షుడు నిట్టు జగదీశ్వర్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురుకులాలు , ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థుల సమస్యలను గుర్తించి, బీఆర్ఎస్వీ సిద్ధం చేసే నివేదికను అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ లేవనెత్తనుందన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు తెలంగాణలో విద్యా, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులు లేక , పాఠశాలల్లో పర్యవేక్షణ లోపంతో , ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు చనిపోతున్నారని ఆవేదన చెందారు. కేసీఆర్ హయాంలో గురుకుల విద్యావ్యవస్థ ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈనెల 7 నుండి రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్వీ "గురుకులాల బాట" కార్యక్రమం భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఉన్న ప్రతి హాస్టలను సందర్శిస్తామని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల పై పెట్టిన కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి మున్సిపల్ అధ్యక్షుడు మడపు శివ సాయి కిరణ్ , మంచాల మండల అధ్యక్షుడు ఆంబోతు ప్రవీణ్ నాయక్ , ఏర్పుల అశోక్ కుమార్,అ మంచ రంజిత్,రవి గౌడ్ దేరంగుల భాను ,ధర్మ నాయక్,అరుణ్,జి మణి కంఠ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ఖాసీంపేటలో బేతెస్థ సెమీ క్రిస్మస్

- 100 మంది వృద్ధులకు,వితంతులకు బట్టల పంపిణి
- బిషప్ దుర్గం ప్రభాకర్ కరుణ శ్రీ

**సూర్యాపేట, విశాల భారతి**

స్థానిక ఖాసీంపేట 4వ వార్డు సూర్యాపేట నందు బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ కరుణ శ్రీ (హెప్సిబా ) ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులు అంతర్జాతీయ ప్రసంగికులు బిషప్ యం. జాషువా ఎస్తేర్ రాణి హైదరాబాద్ వారు పాల్గొని క్రీస్తూ బోధనలు ప్రవచనాలు చెప్పినారు. అనంతరం వారికీ సన్మానం చేసి వారి చేతుల మీదుగా 100 మంది పేద వితంతు వృద్ధ మహిళ లకు దుస్తుల పంపిన చేసినారు. అనంతరం కేక్ కట్ చేసి అరటి పండ్లు స్విట్స్ పంచి పెట్టి,1000 మంది క్రైస్తవ భక్తులకు ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెవ ఇరుగు శాంసన్, సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా. వి. యెషయా,పాస్టర్ బొక్క ఏలీయా రాజు,రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్,రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ. ఏర్పుల క్రిస్టోఫర్,పెన్ పహాడ్ అధ్యక్షులు రెవ. డా. డి. జాన్ ప్రకాష్,సీనియర్ పాస్టర్ గుంటూరు బాబు రావు,రెవ. డా. పంది మార్కు,పాస్టర్ యం రూబెన్,పాస్టర్ కొండేటి లాజర్,పాస్టర్ హోసన్నా, పాస్టర్ టి. కిరణ్ బాబు,పాస్టర్ పుల్లూరి బోయాజ్,పాస్టర్ పిట్టల సామెల్,యడవెల్లి యేసుపాదం, ఆదిమాళ్ళ బాబు, మామిడి ఉపేందర్, మీసాల తీతు తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 4 న ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

- తెల్గమల్ల జగన్

**ఆమనగల్లు, విశాలభారతి :**

ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం ఈ నెల 4 వ తేదిన బుధవారం ఉదయం 9:15 గంటలకు శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జగన్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ చల్ల వంశీ చంద్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొంటారని,కావున కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నేతలు,అనుబంధ సంస్థ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జగన్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, మాజీ మండల అధ్యక్షుడు రాములు,జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్, వస్పుల శ్రీశైలం,కాలేమలయ్య,విజయ్,ఖాదర్,బాబా, సురేష్,మహేష్,పులికంటి మైసయ్య,ఫరిద్,రాజు,శ్రీకాంత్,హరిలాల్, కరిమ్,ప్రసాద్,శ్రీను ఉన్నారు.




# ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా భీమ్‌గల్ లో ర్యాలీ

**బాల్కొండ, విశాల భారతి**

ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సోమవారం భీమ్‌గల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చి సంవత్సరం పూర్తి కావడంతో ప్రజాపాలన విజోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణ తెలిపారు. ఇందులో భాగంగా నేడు పురపాలక కార్యాలయంలో మహిళా గ్రూప్ సభ్యులకు చెక్కుల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కన్నె ప్రేమలత, మున్సిపల్ కమీషనర్ వై.రామకృష్ణ,కౌన్సిలర్లు సిహెచ్ గంగాధర్, సతీష్ గౌడ్, కోఆప్షన్ సభ్యులు అజ్మతుల్లా,కాంగ్రెస్ నాయకులు జె.జె నర్సయ్య,సురేందర్,అనంతరావు,నల్లూరి శ్రీనివాస్, సాదుల్లా ,వాక మహేష్, సతీష్, అక్షయ్, విక్రమ్, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాలు భావితరాలకు ఆదర్శం

**ఆమనగల్లు, విశాల భారతి :**

మహనీయుల జీవితాలు భావితరాలకు ఆదర్శమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. సోమవారం కడ్తాల్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్, భగత్ సింగ్ల విగ్రహాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం అయ్యప్ప పడిపూజలో పాల్గొని పూజలు చేశారు. భగత్ సింగ్ నాయి బ్రాహ్మణ సంఘం కమిటీ, భవన నిర్మాణ పనులకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ కమిటీ సభ్యులకు 51వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా, ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ,పిసిసి సభ్యుడు శ్రీనివాస్ గౌడ్,మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, ఆమనగల్లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్ రెడ్డి, చేగురి వెంకటేష్, లక్ష్మయ్య, మాజీ సర్పంచులు వేణుగోపాల్, శేఖర్ గౌడ్, నాయకులు బిచ్య నాయక్, ఎర్రోళ్ల రాఘవేందర్, ఈ రెడ్డి యాదగిరి రెడ్డి, కడారి రామకృష్ణ, జాంగిర్ అలీ, నరసింహ, లాయక్ అలీ, ఎర్రోళ్ల వెంకటేష్, మాధవులు, శ్రీను ,మల్లయ్య, దాస్, కృష్ణ, రాజేందర్ యాదవ్, భగత్ సింగ్ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు లక్ష్మయ్య, సంఘం సభ్యులు, శ్రీనివాస్, మహేందర్, అంజయ్య, జంగయ్య, నరసింహ, శివ, వెంకటేష్, మహేష్ ,మురళి ,శ్రీను, శంకరయ్య ,సత్తయ్య, చిన్న అంజయ్య, వెంకటేష్, రాజు, గణేష్ ,వినోద్, కరుణాకర్, సిద్ధార్థ్, చరణ్ ,మురళీకృష్ణ, కృష్ణయ్య, గోపాల్, తదితరులు పాల్గొన్నారు






# అందని ద్రాక్షగా మిగిలిన రైతు రుణమాఫీ

**నరసింహుల పేట, విశాలభారతి:**

మండల కేంద్రంలోని రైతు వేదికలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ నాలుగో విడతలో కూడా రైతులకి నిరాశే మిగిల్చింది. రైతుని రాజు చేయడం అనే ఉద్దేశంతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రైతులను మాయమాటలతో మోసం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వస్తే 6 గ్యారెంటీలో భాగంగా ప్రతి కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారు కానీ 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదు. రెండు లక్షల పై ఉన్న తమ అప్పుని బ్యాంకులలో డిపాజిట్ చేస్తేనే రుణమాఫీ వస్తుందని బ్యాంకు వారు నమ్మించి అమాయకమైన రైతులతో డబ్బులు కట్టించుకుని ఇప్పుడు రుణమాఫీ రాలేదని ముఖం చాటుతున్నారు. ఈ విషయంపై తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి రుణమాఫీ కానీ రైతులను డేటాను సేకరించి రుణమాఫీ చేయాలని చేయని యెడల జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని రిలే నిరాహారాల దీక్షలు చేపట్టి అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష కూడా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు భయ మహేష్, రమేష్, సిరి నాయక్, అశోక్ రెడ్డి, ఐలయ్య, వెంకటయ్య, సమీప రైతులు పాల్గొన్నారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**బాల్కొండ,విశాలభారతి**

భీమ్‌గల్ మండలంలోని బాబాపూర్ గ్రామంలో బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో సిఎం సహాయ నిధి నుండి మంజురైన చెక్కులను గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు లబ్దిదారులకు పంపిణీ చేశారు. గ్రామంలో నాయకులు నాలుగురు లబ్దిదారులకు రూ.1లక్ష 26,500 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు.

# ఫుడ్ పాయిజన్ వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కుట్ర

- **ఎమ్మెల్యే మందుల సామేలు**

**శాలిగౌరారం, విశాలభారతి:**



వెనుక బడిన,బడుగు బలహీన వర్గాల విద్యార్థి లోకానికి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ద్రోహిగా మారారని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శాలిగౌరారం మండలంలోని కేజీబీవి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ పిల్లలే గురుకుల విద్యాలయాల్లో చదువుతున్నారని, వారికి కాంగ్రెస్ ప్రభుత్వంలో మెరుగైన వసతులు కల్పిస్తామన్నారు. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమర్ ఐపిఎస్ కొలువును వదులుకుని, అట్టడుగు వర్గాల పేద విద్యార్థులకు న్యాయం చేస్తానని,గురుకులాల సెక్రటరీ పదవిని చేపట్టి,తనకు నచ్చిన వాళ్ళకే గురుకులాల్లో కొలువులు ఇప్పించి,లక్షల మంది విద్యార్థుల జీవితాలను మోసం చేసిండని ఎమ్మెల్యే అన్నారు. పదవిలో ఉన్నన్ని రోజులు కే సిఆర్ కి తొత్తుగా మారి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నామ్ చేయడానికి బీఆర్ ఎస్తో కలిసి గురుకులాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కుట్ర చేస్తున్నారని, విద్యార్థులకు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కి క్షమాపణలు చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ సత్యనారాయణ,ఐబీ ఎఈ రాములు, తహసీల్దార్ పి. యాదగిరి,మండల విద్యాధి కారి ఎం. సైదులు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్,మండల అధ్యక్షులు కందాల సమరం రెడ్డి,గూని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఏకగ్రీవంగా పెద్దనాగారం నూతన కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

- **అధ్యక్షులుగా బాణాల ప్రవీణ్**

**నర్సింహులపేట, విశాలభారతి:**

మండలంలోని పెద్దనాగారం గ్రామపంచాయతీలో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, పెద్దనాగారం స్టేజ్ మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి, మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ నాయకులు లూనావత్ సీతారాం నాయక్ ఆధ్వర్యంలో నర్సింహుల పేట మండలం పెద్దనాగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని సుమారు 50 మంది కార్యకర్తల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బాణాల ప్రవీణ్, ప్రదాన కార్యదర్శిగా ఏలపాక రమేష్, ఉపాధ్యక్షులుగా మందుల పరుశురామ్, కార్యదర్శిగా లేవమల్ల నర్సయ్య, యూత్ అధ్యక్షులుగా చలమల్ల పవన్, యూత్ ఉపాధ్యక్షులుగా చలమల్ల లక్ష్మయ్య, యూత్ ప్రధాన కార్యదర్శి మందుల రమేష్, యూత్ కార్యదర్శిగా మందుల బద్రీనాథ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాణాల ప్రవీణ్ మాట్లాడుతూ.. గ్రామంలో కాంగ్రెస్ బలోపేతానికి, పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు రఫీ, సప్పిడి వెంకట్ రెడ్డి, గాడుదల వెంకన్న, బొబ్బా అశోక్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం... మహాదానం

- **మెడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి**
- **మైసగళ్ళ జానీ గురుస్వామి ఆద్వర్యంలో నిత్య అన్నదానం**

**మేడిపల్లి,విశాలభారతి:**



అన్నదానం మహాదానమని,ఎన్నో జన్మల పుణ్యంగా భావిస్తున్నామని మెడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్లోని వెంకట్ రెడ్డి కాలనీ లో గల శ్రీ మల్లిఖార్జున స్వామి(పాత) దేవాలయంలో నేటి నుండి 30 రోజుల పాటు సాగే నిత్య అన్నదాన కార్యక్రమం మైసగళ్ళ జానీ గురుస్వామి ఆద్వర్యంలో నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలధారణ స్వాములకు 30రోజులపాటు అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. 41 రోజులపాటు దీక్షను కొనసాగిస్తున్న స్వాములకు కఠిన నియమాల్లో భిక్షకు అధిక ప్రాధాన్యత ఉందన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావన కలిగి ఉండాలని పేర్కొన్నారు.కొన్ని ఏళ్లుగా సాగుతున్న ఈ కార్యక్రమం వేల మంది భక్తులకు ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మైసగళ్ళ జానీ గురుస్వామి కోరారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, పెద్ద ఎత్తున్న స్వాములు పాల్గొన్నారు.



# నాయి బ్రాహ్మణులకు అండగా ఉంటా

- **ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి విశాలభారతి:**

కులవృత్తిని జీవనాధారంగా సాగిస్తున్న నాయి బ్రాహ్మణుల షాపులకు ఉచిత కరెంటును, ప్రభుత్వాన్నించకపోతే నాయి బ్రాహ్మణుల తరపున పోరాడుతామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం నాడు ఇందిరా పార్క్ వద్ద నాయి బ్రాహ్మణులకు సమస్యల కొరకై ధర్నా కార్యక్రమం చేపడతామన్నారు. అందులో భాగంగానే మేడ్చల్ జిల్లా నాయి బ్రాహ్మణుల సంఘం అధ్యక్షుడు నర్సింలు ఆధ్వర్యంలో సంఘ సభ్యులు అందరూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కెసిఆర్ ప్రభుత్వం హయాంలో సెలూనులకు కరెంటుని ఉచితంగా ఇస్తే ఈ ప్రభుత్వం బిల్లులు కట్టాలని ఇబ్బందులు పెడుతున్నారని వారి సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని అన్నారు. సెలూన్ షాపులకు కచ్చితంగా ఉచిత కరెంటు ఇవ్వాలని అదేవిధంగా నాయి బ్రాహ్మణులు కాకుండా ఇతర కులాల వారు పెట్టే హైటెక్ సెలూన్ ప్రభుత్వం ప్రోత్సహించొద్దని నాయి బ్రాహ్మణుల కులవృత్తి చేసుకునే వారే సెలూన్ షాపులు పెట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిమాండ్ చేశారు.



# అక్రమ నిర్మాణాలు పట్టించుకోని అధికారులు

- **ఆదిభట్ల మున్సిపాలిటీలో విచ్చలవిడిగా నిర్మాణాలు**
- **పట్టించుకోని జిల్లా కలెక్టర్ , ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం**
- **బిల్డర్లతో కుమ్మక్కై అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న ఆదిభట్ల మున్సిపల్ కమిషనర్**
- **పార్కు స్థలాలలో అపార్ట్మెంట్లకు ఎలా అనుమతులు ఇస్తారు**
- **ప్రిన్సిపాల్ సెక్రటరీని కోరిన ఆదిభట్ల మాజీ వైస్ చైర్మన్ కోరే కళమ్మ జంగయ్య**

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి**



ఆదిభట్ల మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు విచ్చలవిడిగా జరుగుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదంటూ ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కోరే కళమ్మజంగయ్య సోమవారం ప్రిన్సిపాల్ సెక్రటరీ దాన కిషోర్ ని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతులు రద్దు చేసిన అపార్ట్మెంట్లకు మళ్ళీ నిర్మించుకోవడానికి మున్సిపల్ కమిషనర్ అనుమతి ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. అనుమతులు లేకుండా అక్రమ భవాణ నిర్మాణ పనులు యదేచ్ఛగా కొనసాగుతున్నాయని , అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలని కమిషనర్ కి సూచించిన వాళ్లు నిర్మాణ పనులు చేసుకుంటే మీకేమవుతుంది అంటూ సమాధానం ఇస్తారన్నారు. దీనిపై పత్రికల్లో స్టేట్మెంట్ వచ్చినా జిల్లా కలెక్టర్ స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా అక్రమ కట్టడాలను అడ్డుకట్ట వేసి ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడాలని కోరారు.




# ట్రస్మా ఆధ్వర్యంలో ముగిసిన ప్రధానోపాధ్యాయుల కాన్ఫరెన్స్

- **యూ డైస్ ప్లస్ లో విద్యార్థుల వివరాలు నిర్లక్ష్యం చేయొద్దు**

**విశాలభారతి, కూకట్ పల్లి:**

తెలంగాణ గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా ) మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హెడ్మాస్టర్ల కాన్ఫరెన్స్ జరిగింది. సూరారం లోని విఐపి ఫంక్షన్ హాల్ లోఎనర్జీ టు సినర్జీ న్యూ డైరెక్షన్స్ 2025 అనే అంశంపై పాఠశాల యాజమాన్యం, హెడ్మాస్టర్లకు ఒక్క రోజు ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యు డైస్ ప్లస్ తోపాటు ఇతరత్రా ఆన్లైన్, అపార్, ఎన్ ఈ పి సమస్యలపై సమగ్రంగ అధికారులు వివరించారు. ఆన్లైన్ పనులను ఏ మాత్రం నిర్లక్ష్యం చేయొద్దని తెలిపారు. ఎప్పటికప్పుడు అప్డేట్స్ ను త్వరతగతిన పూర్తి చేయాలన్నారు. సమస్య లు ఉంటే వెంటనే సంబంధిత సిబ్బంది ద్రుష్టి కి తీసుకురావాలని కోరారు. స్టేట్ ప్లానింగ్ కో ఆర్డినేటర్ మురళి కృష్ణ, మేడ్చల్ జిల్లా అకాడమిక్ మనిటరింగ్ అధికారి రవీందర్ రాజు, ఏఎచ్ పి ఎస్ రీజినల్ డైరెక్టర్ కౌశిక్ రెడ్డి, విస్బిల్టీ అఫ్ లెర్నింగ్ మెంటార్ అండ్ ట్రైనర్ రఘురామ్, లు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు.పలు అనుమానలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ ప్రయివేట్ యాజమాన్యాలు అప్రమత్తం గా ఉండాలన్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చే నూతన ఆన్లైన్ ల అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కే రామేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, రాష్ట్ర నాయకులు రాంచంద్రయ్య, చింతల మల్లేష్, హన్మంతా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చదువు సాంకేతిక నేడు అనివార్యం

- **ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి విశాలభారతి:**



కూకట్ పల్లి నియోజక వర్గంలోని ఓల్డ్ బోయిన్పల్లి హస్మత్ పేట్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ సిర్సస్ ల్యాబ్స్ సంస్థ సహకారంతో ఉచితంగా ఎనిమిది కంప్యూటర్లను పంపిణీ చేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ తో కలిసి కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్న ముఖ్య ఉద్దేశంతో విద్యార్థులకు కంప్యూటర్లు అందిస్తున్నట్లు తెలిపారు. 2024_25 లో పదవ తరగతి పరీక్ష రాసే విద్యార్థులు 10 గ్రేడ్ పాయింట్లతో పూర్తిస్థాయిలో ఉత్తీర్ణత సాధిస్తే ఒక్కో విద్యార్థిని లక్ష రూపాయల చొప్పున ఇస్తానని ప్రకటించారు. విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందించాలన్న ముఖ్య లక్ష్యంతో ముందుకు వస్తున్న బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ మరియు సిర్సస్ ల్యాబ్స్ సంస్థను కృష్ణా పొడిశెట్టి, వెంకటేష్, ప్రేమ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల స్థితిగతులను మెరుగుపరిచి వారికి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు., కార్పొరేటర్ ముద్దము నరసింహ యాదవ్, నరేందర్ గౌడ్, ఎజాజ్ బాయి, జంగయ్య, మక్కల నర్సింగ్, ఇర్ఫాన్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
03.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## సిపిఎం జిల్లా కమిటీ సభ్యునిగా
# కందగట్ల అనంత ప్రకాష్



**పాలకీడు విశాలభారతి:**

సూర్యాపేటలో జరిగిన జిల్లా సిపిఎం మహాసభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యునిగా కందగట్ల అనంత ప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డివైఎఫ్ఐ ఉమ్మిడి నల్లగొండ జిల్లా అధ్యక్షునిగా, హుజూర్నగర్ డివిజన్ సిఐటియు అధ్యక్షుడిగా, జిల్లా ఉపాధ్యక్షుడిగా, హుజూర్నగర్ డివిజన్ పార్టీ కమిటీ సభ్యులుగా, ఉమ్మిడి నేరేడుచర్ల మండల సిపిఎం కార్యదర్శిగా, పాలకవీడు మండల కార్యదర్శిగా, పనిచేసిన అనుభవం ఉన్నదని, సుమారు 30 సంవత్సరాల నుండి సిపిఎం పార్టీ మరియు ప్రజాసంఘాలు వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవం ఉన్నదని, ఈ క్రమంలో సిపిఎం పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా జరిగిన సిపిఎం జిల్లా మహాసభల్లో గత మూడు సంవత్సరాలుగా నిర్వహించిన పోరాటాలను ఆందోళన సమీక్షించుకుని భవిష్యత్తు మూడు సంవత్సరాల కాలంలో ప్రజా సమస్యలపై పోరాటాల కు, ఆందోళనకు రూపకల్పన చేయటం జరిగిందని ఆయన అన్నారు.సూర్యాపేట జిల్లా సమగ్ర అభివృద్ధికై, వ్యవసాయ కార్మికుల సమస్యలపై,రైతాంగ సమస్యలపై,యువజన మహిళ సమస్యలపై, విద్యా,వైద్య రంగంలో ఉన్న సమస్యలపై, గిరిజన సమస్యలపై, అసంఘటిత, సంఘటిత కార్మికుల సమస్యల మరియు స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని పలు తీర్మానాలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కులం పేరిట, మతం పేరిట ప్రజల మధ్య చిచ్చు పెడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా ప్రజల్ని మభ్యపెడుతున్నదని ఆయన అన్నారు. భారత రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని తీసుకురావడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నదని,వాటిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

## లారీ బీభత్సంతో నలుగురు దుర్మరణం

**విశాలభారతి, చేవెళ్ల:**

రంగారెడ్డి జిల్లాలో లారీ బీభత్సవం సృష్టించిది చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు స్టేజ్ వద్ద హైదరాబాద్ బీజాపూర్ రహదారిపై రోడ్డు పక్కన అమ్ముకొనే రైతుల పైకి లారీ దూసుకుపోవడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ప్రేమ్ రాములు ఆలూరు ఖానాపూర్ ఇంద్రారెడ్డి నగర్ కు చెందిన సుజాత, చనిపోయారు. మృతదేహాలు నుజ్జు నుజ్జు అయ్యాయి మరో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. లారీ డ్రైవర్ ఫెరారీ అయినట్లు చెప్పారు.



# వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన త్రివేణి విద్యార్థులు

## రాష్ట్ర స్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శనకు త్రివేణి స్కూల్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

లింగంపల్లి,మదినగూడ త్రివేణి స్కూల్ విద్యార్థులు తయారుచేసిన 12 ప్రాజెక్ట్స్ తో జిల్లాస్థాయిలో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్నారు.ఈ పోటీకి రంగారెడ్డి జిల్లా నుండి వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు తమ తమ ప్రాజెక్టుతో పోటీలో పాల్గొన్నారు.ఈ పోటీలో స్కూల్ మదినగూడ బ్రాంచ్ సీనియర్ విభాగంలో రెండు ప్రాజెక్టులకు జిల్లా మొదటి బహుమతి మరో ప్రాజెక్టుకు జిల్లా రెండవ బహుమతి లభించింది.జూనియర్ విభాగంలో జిల్లా మొదటి, రెండవ బహుమతులు లభించాయి.త్రివేణి స్కూల్ నుండి పాల్గొన్న విద్యార్థుల్లో సీనియర్ విభాగంలో మొదటి ప్రైజ్, జూనియర్ విభాగంలో సెకండ్ ప్రైజ్ లభించాయి.ఈ ప్రదర్శనలో అద్భుత విజయాలు సాధించిన విద్యార్థులను త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ప్రత్యేకంగా అభినందించారు.ఇలాంటి విజయాలు ఎన్నో సాధించాలని, విద్యార్థులు స్టేట్ లెవెల్ లో జరిగే వైజ్ఞానిక ప్రదర్శన కూడా ప్రథమ స్థానంలో నిలిచే విధంగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో త్రివేణి స్కూల్స్ సిఆర్ఓ సాయి నరసింహారావు, ప్రిన్సిపల్ లక్ష్మీ ప్రసన్న,జగదీష్ బాబు, సైన్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులతో త్రివేణి డైరెక్టర్ గోల్లపూడి వీరేంద్ర చౌదరి.



విద్యార్థులను అభినందిస్తున్న త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి.

**సీనియర్ విభాగంలో రంగారెడ్డి జిల్లా మొదటి బహుమతిగా**

1.రిసోర్స్ మేనేజ్మెంట్ విభాగంలో " పోటీ పరీక్షల పేపర్ లీకేజ్ అరికట్టే ప్రాజెక్ట్ " - కె.మనస్విని, నూతన లక్ష్మి,

2.ఆర్గానిక్ ఫార్మింగ్ విధానంపై ప్రాజెక్టులో ఏ.లక్ష్మి సహస్ర, నక్షత్ర,జూనియర్ విభాగంలో 9వ తరగతి విద్యార్థులు మొదటి బహుమతి గెలుచుకున్నారు.

1." మ్యాథమెటికల్ మోడలింగ్ లో క్యాలిక్యులేషన్స్ ఆఫ్ యాంగిల్స్ ప్రాజెక్టుకు - శ్రీధర్, లక్ష్మి సన్విక,గెలుపొందారు.

సీనియర్ విభాగంలో రిసోర్స్ మేనేజ్మెంట్ లో డిస్ట్రిక్ట్ రెండో బహుమతి.

1 ఫుడ్ స్టెప్ ఎనర్జీ అన్విత, హాసిని,

2." నాచురల్ ఫామింగ్ విభాగంలో - స్నేహితరెడ్డి,

**జూనియర్ కేటగిరి లో డిస్ట్రిక్ట్ రెండో బహుమతి**

1" ట్రాన్స్పోర్ట్ అండ్ కమ్యూనికేషన్ లో - జీబ్రా క్రాసింగ్ వద్ద రోడ్ యాక్సిడెంట్లో నివారించుటకు - సంజిత,గోపాల్ చౌదరి,

2.నాచురల్ ఫార్మింగ్ - అనన్య ప్రాదన్ లు బహుమతులు పొందారు.



# రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

**అనంతగిరి, విశాలభారతి:**

మండల కేంద్రం నుండి చనుపల్లి వరకు రూ.20 కోట్ల వ్యయంతో నిర్మించి తలపెట్టిన డబల్ బీటీ రోడ్డు పనులకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో పాటు స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.అనంతగిరి మండల కేంద్రానికి నలువైపులా డబుల్ రోడ్డుతో సుందరంగా మరబోతుందని, అనంతగిరి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు. బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో నిరాదరణకు,నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి,మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు,మండల పార్టీ అధ్యక్షుడు ముస్క శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,నాయకులు బుర్ర పుల్లారెడ్డి,చుండూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్ర పండుగగా ప్రజా పాలన విజయోత్సవాలు

- కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాలకు న్యాయం
- రైతు భరోసా తప్పకుండా అందజేస్తాం
- పినపాక ఎమ్మెల్యే పాయం

**పినపాక, విశాలభారతి:**

కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని, రైతు భరోసా తప్పకుండా అందజేస్తామని ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో భాగంగా సోమవారం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లోని జీ వీ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సంబరాలకు అయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున డప్పు చప్పులతో బాణసంచ కాల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతని, దేశానికి అన్నం పెట్టే రైతన్న సుభిక్షంగా ఉండాలన్న సంకల్పంతో ప్రజారంజక పాలన సాగిస్తుందన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసి చూపిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు . మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ 500కే గ్యాస్, రైతులకు రూ 2 లక్షల రుణమాఫీ పథకాలను అమలు చేశామని, ఇందిరమ్మ ఇల్లు, గృహలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన ప్రతి మహిళకు నెలకు రూ 2500 ఆర్థిక సాయం అమలకు ప్రణాళికలు సిద్ధమయ్యాయన్నారు. ప్రజలు గమనించాల్సిన విషయం ఏమిటంటే గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి, పేదల కోసం, ప్రజల కోసం పనిచేసే ప్రజా వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసిన పాపం, గత పాలకులదన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్న మొక్కవోని దీక్షతో ధైర్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయటం దేశ చరిత్రలోనే సరికొత్త అధ్యయమన్నారు. కార్యక్రమంలో పినపాక మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, పినపాక మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొర్సా ఆనంద్, గంగిరెడ్డి వెంకట్ రెడ్డి, పేరం వెంకటేశ్వరరావు, ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పరిమి వెంకటేశ్వరరావు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఫెర్రీ పాయింట్స్ వద్ద కట్టుదిట్టమైన నిఘా

- మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో విస్తృత తనిఖీలు
- ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు

**పినపాక, విశాలభారతి :**

మావోయిస్టు వారోత్సవాలు, ములుగు లో ఏడుగురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్ నేపథ్యంలో ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజ్ కుమార్ సిబ్బందితో పాటు టిఎస్ఎస్పీ సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎక్స్ రోడ్డు వద్ద, మల్లారం, జానంపేట, దుగినెపల్లి, పలు ప్రాంతాలలో సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. వ్యక్తుల వివరాలు తెలుసుకుంటూ వారి వెంట ఉన్న వస్తువులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు, ఆర్ఓపి, ఏరియా డామినేషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. తమ నివాస ప్రాంతాల్లో ఎవరైన కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించినట్లయితే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మండలంలో ఉన్న అటవీ గ్రామాల నుండి ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తూ ఉన్నామని అనుమానిత వ్యక్తులు ఎవరైనా గిరిజన గూడెల్లోకి వస్తే ఆశ్రమం కల్పించొదని సూచించారు. గోదావరి పరీవాహక ప్రాంతమైన ఫెర్రీ పాయింట్స్ వద్ద కట్టుదిట్టమైన నిఘాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



# రూ.100 కోట్లతో కోదాడ అభివృద్ధి పనుల

- శంకుస్థాపన చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**కోదాడ, విశాలభారతి:**

కోదాడ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఉత్తమ నియోజకవర్గంగా అభివృద్ధి చేయడంలో నిరంతరం కృషి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతితో కలిసి పాల్గొన్నారు. ముందుగా నియోజకవర్గంలోకి వస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి నియోజకవర్గంలోని వందలాది మంది కార్యకర్తలు మామిలగూడెం చౌరస్తా వద్ద ఘన స్వాగతం పలికి ర్యాలీగా మోతే మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు పాల్గొన్నారు. అనంతరం అనంతగిరి, కోదాడ, మునగాల మండల పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం కోదాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల్లో నిర్వహించడంలో ముందంజలో ఉంటుందని వారు అన్నారు. కోదాడ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని ఉత్తమ నియోజకవర్గంగా అభివృద్ధి చేయడంలో ముందు ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, సిహెచ్ లక్ష్మారెడ్డి, వంగవీటి రామారావు, ఈదుల కృష్ణయ్య, పలు మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీలు, జడ్పిటిసిలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# సోఫా షాపులో భారీ అగ్ని ప్రమాదం

- అగ్నికి ఆహుతైన సోఫాలు
- భారీగా ఆస్తీ నష్టం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** సోఫా తయారీ షాపులో ఆదివారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుల్మోహర్ పార్క్ సిగ్నల్ వద్ద మహావీర్ సోఫా వర్క్స్,మస్కిటో డోర్స్ షాప్ చాలా కాలంగా నిర్వహిస్తున్నారు.ఈ షాపులో ఒక్కసారిగా అర్ధరాత్రి పూట మంటలు చెలరేగి షాప్ పూర్తిగా దగ్ధమైంది. అర్ధరాత్రి దాటాక ప్రమాదం చోటుచేసుకోవడంతో భారీ ప్రమాదం తప్పినట్లైంది. షాపులోని సోఫాలు,ఇతర సామాగ్రి పూర్తిగా కాలీ బూడిదయ్యాయి.ఈ మేరకు స్థానికుల సమాచారంతో అగ్నిమాపక అధికారులు హుటాహుటిన ఫైరింజన్లతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు.పక్కనే ఉన్న ఇళ్లల్లో, షాపులకు మంటలు వ్యాపించకుండా అదుపులోకి తెచ్చారు.కాగా ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగిందని షాపు యజమాని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ అగ్నిప్రదానికి విద్యుత్ ఘాతం కారణం రావచ్చని అగ్నిమాపక శాఖ అధికారులు అనుమానం వ్యక్తం చేశారు.



# దివ్యాంగుడికి లయన్స్ క్లబ్ చేయూత

- ఆర్థిక సహాయం చేసిన కొండ విజయ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** అనారోగ్యంతో బాధపడుతున్న హఫీజపేట్ కు చెందిన దివ్యాంగుడు కృష్ణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కుటుంబ సభ్యులు విషయాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ మేరకు అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని చికిత్స నిమిత్తం లయన్స్ క్లబ్ ద్వారా రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవ సేవే మాధవ సేవ అని, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలకు సాయం చేయడం తనకు ఎంతో ఆనందం ఇస్తుందన్నారు.తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యపై తన వంతుగా స్పందిస్తూ సహాయం చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బి.మధుసూదన్ రెడ్డి,ప్రదాన కార్యదర్శి సింగరెడ్డి,శాంతి భూషణ్ రెడ్డి,బర్కామల్లేష్ యాదవ్,మారం ప్రసాద్, సింగదాసరి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలో చేరికలు

**బయ్యారం, విశాలభారతి:** సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మాజీ నాయకులు భూక్య లక్ష్మణ్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చంద్ర పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె మదార్ మాట్లాడుతూ.. కామ్రేడ్ భూక్య లక్ష్మణ్ పార్టీలో గతంలో పూర్తి కాలం కార్యకర్తగా రైతు కూలి సంఘం మండల కార్యదర్శిగా పనిచేశారు. ఈ మధ్యకాలంలో అన్వర్యా కారణాల వలన పార్టీకి దూరంగా ఉండడం జరిగింది. మరలా ఈ రోజున తిరిగి పార్టీలో చేరడం చాలా ఆహ్వానించదగ్గ విషయం. కనుక సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాజకీయ సిద్ధాంత వెలుగులో పనిచేస్తూ నమ్మిన సిద్ధాంతం కోసం ప్రతిఘటన ఉద్యమాలను ప్రజా పోరాటాలను ఈ జిల్లాలో నిర్వహిస్తుంది. ఈ ప్రజా పోరాటాలను చూసి జిల్లాలో అనేకమంది ఇతర పార్టీల నుండి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ (చంద్రన్న వర్గం) పార్టీలో చేరడం కోసం ముందుకొస్తున్నారు. భవిష్యత్తులో జిల్లాలో అనేక ప్రజా సమస్యలపై అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందరం ఐక్యంగా కలిసికట్టుగా పనిచేసే పార్టీని బలోపేతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు సనప కొమ్మయ్య, ఎస్ కే బాబన్న, ఉపేందర్, నాయకులు భాస్కర్ రెడ్డి, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# వాజేడు ఎస్సై హరీష్ ఆత్మ హత్య



**వాజేడు, విశాలభారతి:** మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న రుద్రారపు హరీష్ గన్ తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం ఉదయం చోటు చేసుకున్నది. ఆయన సొంత గ్రామం భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం వెంకటేశ్వర పల్లి 2020 బ్యాచ్ చెందిన రుద్రారం హరీష్ ట్రైనింగ్ ఎస్సైగా గతంలో వాజేడు లో కొంతకాలం విధులు నిర్వహించి తర్వాత వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్లో విధులు పనిచేస్తున్నారు. గత ఆరు నెలల నుండి వాజేడు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తుండగా పూసుర్ బ్రిడ్జి వద్ద హరిత హోటల్ లో సోమవారం ఉదయం ఆయన సర్వీస్ గన్ తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయన మృతికి గల కారణాలు తెలియాల్సిఉంది.



## జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



**ఆర్మూర్,విశాలభారతి:** ఆలూర్ మండలంలోని ఆలూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన సాయి చిన్నారి రాణీ ఇటీవల జరిగిన ఉమ్మడి జిల్లా ల జూనియర్ గర్ల్స్ హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఆలూరు జిల్లా పరిషత్ పీజీహెచ్ఎం, మండల విద్యాధికారి మేస నరేందర్ తెలిపారు. నవంబర్ 29 నుండి డిసెంబర్ ఒకటి వరకు ఆర్మూర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ లో పాల్గొన్నది. జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.



# ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంటాం

- శ్రీ చైతన్య ఇన్ఫినిటీ లెర్న్ క్యాంపస్లో విద్యార్థుల ఆందోళన
- తాజాగా మియాపూర్ శ్రీ చైతన్యలో ఘటన
- కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి విద్యార్థి సంఘాలు



శ్రీ చైతన్య ఇన్ఫినిటీ లెర్న్ క్యాంపస్.



విద్యార్థులకు ఔటింగ్ ఇచ్చి పంపేస్తున్న కళాశాల.

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ర్యాంకుల పేరుతో తీవ్ర ఒత్తిడికి గురిచేస్తూ విద్యార్థుల ప్రాణాలను తీస్తున్న ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలపై తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి.రంగారెడ్డి జిల్లా షాద్నగర్ ప్రాంతానికి చెందిన కౌశిక్ రాఘవ అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన మరువక ముందే మొన్న మదీనగూడ శ్రీచైతన్య కాలేజీ లో ఇంటర్ చదువుతున్న విద్యార్థినీలకు హరీష్ అనే లెక్చరర్ అసభ్యకర మెసేజ్లు పంపుతూ విద్యార్థినిల తల్లిదండ్రుల ఆగ్రహానికి గురయ్యాడు.ఇలా తరచూ శ్రీచైతన్య విద్యా సంస్థలు నిత్యం ఏదో ఒక చోట వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తోంది. అయితే తాజాగా శ్రీ చైతన్య కాలేజీలో మరో సంచలన ఘటన కలకలం రేపింది. మియాపూర్ డిమార్ట్ సమీపంలోని శ్రీ చైతన్య ఇన్ఫినిటీ లర్న్ క్యాంపస్లో విద్యార్థినిలు మేము క్యాంపస్లో ఉండలేమని,ఈ ఒత్తిడిని తట్టుకోలేమని,మేమంతా ఆత్మహత్యకు పాల్పడతామంటూ పలువురు విద్యార్థినిలు వాష్ రూమ్ లలో గోడలపై రాసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వెలుగు




అదోళనకు దిగిన విద్యార్థి సంఘాలు నాయకులు.

చూసింది.ఈ క్యాంపస్ లో సుమారు 1500 మంది విద్యార్థినిలు అభ్యసిస్తున్నారు. గత కొంతకాలంగా ఇక్కడ విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. కాలేజీ యాజమాన్యం ఒత్తిడి వల్ల ఇక్కడ ఉండలేమని,ఈ ఒత్తిడి భరిస్తూ ఉండడం తమ వల్ల కావట్లేదని,ఆత్మహత్య చేసుకోవాలని అనిపిస్తుందంటూ పలువురు విద్యార్థినిలు వాష్ రూమ్ గోడలపై రాసిన రాతలు తాజాగా వెలుగులోకి వచ్చాయి.విద్యార్థినిలు రాసిన రాతలు గమనించిన కాలేజీ సిబ్బంది వాటిని చాలా వరకు చేరిపేసి కనబడకుండా చేశారు.ఇదిలా ఉండగా ఉన్నపళంగా విద్యార్థినిల తల్లిదండ్రులకు ఫోన్లు చేసిన శ్రీ చైతన్య కాలేజీ సిబ్బంది విద్యార్థినిలకు 4 రోజుల పాటు ఔటింగ్ ఇచ్చి ఇండ్లకు పంపిస్తున్నారు.ఇప్పటికే ఈ కాలేజీ నుండి చాలా వరకు విద్యార్థినిలను వారి తల్లిదండ్రులు వచ్చి వారి ఇళ్లకు తీసుకువెళ్లారు. ఈ విషయం నవ తెలంగాణ విద్యార్థి శక్తి సంఘాల ( ఎన్టీవీఎస్ ) స్టూడెంట్స్ నాయకుల తెలియడంతో యూనియన్ నాయకులు శ్రీ చైతన్య కాలేజీ ఎదుట ఆందోళనకు దిగారు. కాలేజీ యాజమాన్యానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. విద్యార్థులపై ఒత్తిడి పెంచి వారిని ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్న కాలేజీ యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## శ్రీచైతన్య కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

శేరిలింగంపల్లిలోని శ్రీ చైతన్య విద్యాసంస్థలు విద్యార్థులపై వేధింపులు ఎక్కువయ్యాయి. కార్పొరేట్ కాలేజీలు విద్యార్థులకు మరణాలయాలుగా మారాయి. గత నెల 23 న మియాపూర్ కల్వరి టెంపుల్ రోడ్డులోని శ్రీచైతన్య జూనియర్ బాయ్స్ కాలేజీ మెయిన్ క్యాంపస్ లో కౌశిక్ రాఘవ అనే విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందగా మొన్న మదీనాగూడ శ్రీ చైతన్య కాలేజీలో విద్యార్థిని పట్ల ఉపాధ్యాయుడు అసభ్యకరంగా ప్రవర్తించిన తీరు సభ్యసమాజం తలదించుకునేలా లెక్చరర్ వ్యవహారం ఉందన్నారు.ఈ వరుస ఘటనలు మరవక ముందే తాజాగా మియాపూర్ డీ మార్ట్ సమీపంలోని శ్రీ చైతన్య ఇన్ఫినిటీ లెర్న్ క్యాంపస్ లో విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి చేస్తూ వేధిస్తున్నారని విద్యార్థులు ఆందోళన చేస్తున్న సంబంధిత యాజమాన్యం పట్టించుకోవడంలేదని అగ్రహం వ్యక్తం చేశారు.కేవలం ర్యాంకులు, లాభాలు తప్ప విద్యార్థుల భవిష్యత్ పై వారికి ఎలాంటి చిత్త శుద్ధి లేదన్నారు.ఆత్మహత్యల ఘటనలు చోటుచేసుకుంటే వారి ప్రాణాలకు వెల కట్టి తల్లి దండ్రులకు పంపేస్తున్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

-పవన్, నవతెలంగాణ విద్యార్థి శక్తి రాష్ట్ర అధ్యక్షుడు






# వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి


- తహశీల్దార్ పి యాదగిరి

**శాలిగౌరారం, విశాలభారతి:** గ్రామీణ పేద ప్రజలకు లయన్స్ క్లబ్ వారు అందిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకువాలని శాలిగౌరారం తహసీల్దార్ పి. యాదగిరి అన్నారు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం గురిజాల అనంత రామశర్మ జ్ఞాపకార్థం కుమారులు కోడలు రైటర్డ్ లెక్చరర్ గురిజాల వెంకటేశ్వర్లురామాదేవి ల సహకారంతో సంకల్ప సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య బృదం చే శాలిగౌరారం గ్రామ పంచాయితీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. తహసీల్దార్ పి. యాదగిరి వైద్య శిభీరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామీణ పేద ప్రజలు పట్టణ ప్రాంతాల హాస్పిటల్ కు వెళ్ల లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో లయన్స్ క్లబ్ వారు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు.అన్ని రకాల స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టడంలో లయన్స్ క్లబ్ ముందు ఉందన్నారు.దాదాపు మూడు వందల మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజన్ ఛైర్మెన్ వెంకటేశ్వర రావు, ఎర్ర శంభులింగారెడ్డి, గంట అంజిరెడ్డి, చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, ఎంపీవో పద్మ, పంచాయితీ కార్యదర్శి విజయ్ కుమార్, సంకల్ప సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ జనరల్ మేనేజర్ దుబ్బాక రాము యాదవ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ, కోశాధికారి వడ్లకొండ బిక్షం, ప్రోగ్రాం ఛైర్మెన్ రామడుగు వెంకట్రామ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# శివాలయంలో మహా అన్నదానం

**డోర్నకల్, విశాలభారతి :** మరిపెడ మండలం మున్సిపాలిటీ కేంద్రం శివాలయంలో నిత్య అన్నప్రసాదన కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్వాములకు దేశ్య తండా వాస్తవ్యులు బానోతు భావ్ సింగ్ దంపతులు స్వాములకు ఘనంగా అన్నప్రసాదన్న కార్యక్రమం నిర్వహించారు. స్వాములు తృప్తిగా బిక్ష ఆరగించి వాళ్ళ కుటుంబాలను దీవించాలని కోరారు. నిత్య అన్నప్రసాద కార్యక్రమంలో భాగంగా ఆదివారం మన శివాలయంలో అన్నప్రసాదన కార్యక్రమానికి ముందుకొచ్చి సహకరించి కార్యక్రమం నిర్వహిస్తున్న బానోతు బావ్ సింగ్ దంపతులకు శివాలయం పూజారి రఘురాం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆలయంలో స్వాములకు నిత్య అన్న ప్రసాదం కార్యక్రమం ఉంటుందని స్వాములు వచ్చి అన్నప్రసాద భిక్ష ఆరాగించాలని తెలిపారు. స్వాములకు అన్నప్రసాద కార్యక్రమం భీక్ష పెట్టాలనుకునే వారు ఆలయ కమిటీని సంప్రదించాల్సిందిగా కోరారు. నిత్య అన్న ప్రసాద కార్యక్రమానికి స్వాములు భక్తులు దాతలు సహకారంతో ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. దాతల రూపంలో ముందుకొచ్చి స్వాములకు భిక్ష అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించాలని వారు కోరారు. నిత్య అన్న ప్రసాద కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్న ప్రతి ఒక్క స్వాములకు దాతలకు ఆ భగవంతుని కృప ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి పుల్లయ్య, బాలా,నాగరాజు,వేణు,ఉపేందర్,శ్రీకాంత్ ,నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## సూపర్ స్టార్ ఉపేంద్ర 'UI ది మూవీ' వార్నర్

కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర స్వీయ దర్శకత్వంలో ఫస్ట్ అఫ్ ఇట్స్ కైండ్ ఫిల్మ్ 'UI ది మూవీ' చిత్రంతో రాబోతున్నారు. లహరి ఫిల్మ్స్, జి మనోహరన్ & వీనస్ ఎంటర్‌టైనర్స్ కెపి శ్రీకాంత్ నిర్మిస్తున్నారు. నవీన్ మనోహరన్ సహ నిర్మాత. ఈ రోజు, మేకర్స్ వార్నర్‌తో ముందుకు వచ్చారు, ఇది మూవీ వరల్డ్ లో ఒక గ్లింప్స్ ని అందిస్తోంది. కథ 2040 సంవత్సరంలో జరుగుతుంది, గ్లోబల్ వార్మింగ్, COVID19, ద్రవ్యోల్బణం, ఏఐ, నిరుద్యోగం, యుద్ధం యొక్క నిరంతర ముప్పు అస్తవ్యస్తమైన, బాధాకరమైన సమాజానికి దారి తీస్తాయి. వినాశకరమైన పరిస్థితులు ఉన్నప్పటికీ, సామాజిక విభజనలు పాతుకుపోయాయి. కులం,మతం, సంఘర్షణ, విభజన మూలాలుగా వ్యక్తుల జీవితాల మారుస్తాయి.ఈ డిస్టోపియన్ వరల్డ్ లో ఉపేంద్ర నియంతగా కనిపించారు. మార్పు కోసం, న్యాయం కోసం, మంచి భవిష్యత్తు కోసం కష్టజీవుల నిరసనలకు దిగుతారు. ఇప్పుడు పవర్ ఫుల్ గా ఎంట్రీ ఇచ్చిన ఉపేంద్ర రూత్ లెస్ గా కనిపించారు.

## అప్పటిదాకా నో అరెస్ట్..
### రాంగోపాల్ వర్మకు ఏపీ హైకోర్టులో ఊరట



ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫొటోలు మార్ఫింగ్ చేసి ఎక్స్‌లో పోస్ట్ చేసిన అంశంలో టాలీవుడ్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మపై ప్రకాశం జిల్లా మద్దిపాడు పీఎస్‌లో కేసు నమోదైన విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో ఏపీ పోలీసులు నోటీసులు జారీ చేసినప్పటికీ.. విచారణకు హాజరు కాని వర్మ ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా దాఖలు చేశాడని తెలిసిందే. తాజా ఈ కేసులో రాంగోపాల్ వర్మకు ఏపీలో హైకోర్టులో ఊరట లభించింది. ఇటీవల ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఆర్జీవీ దాఖలు చేసిన పిటిషన్లపై ఇవాళ విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సోమవారం వరకు వరకు అరెస్ట్ చేయొద్దని హైకోర్టు పోలీసులను ఆదేశించింది. కోర్టు తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. తనపై రాజ్యాంగ విరుద్ధంగా కేసు పెడుతున్నారని ఆర్జీవీ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. తాను కామెంట్ చేసిన వ్యక్తులు కాకుండా.. సంబంధం లేని వ్యక్తులు తనపై కేసులు పెట్టారని పిటిషన్‌లో పేర్కొన్నారు. తనపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయకుండా ఆదేశాలు జారీచేయాలని కోర్టుకు నివేదించాడు వర్మ.

## "కన్యాకుమారి" 'ఎద ఎద సవ్వడి..'

గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ జంటగా నటిస్తున్న సినిమా "కన్యాకుమారి". ఈ చిత్రాన్ని రాడికల్ పిక్చర్స్ బ్యానర్ పై దర్శక నిర్మాతగా సృజన్ అట్టాడ రూపొందిస్తున్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ ఎంటర్ టైనర్ గా రూపొందుతున్న ఈ సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "కన్యాకుమారి" సినిమా నుంచి 'యద యద సవ్వడి..' లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. 'యద యద సవ్వడి..' సాంగ్ కు సృజన్ అట్టాడ లిరిక్స్ అందించగా..అనురాగ్ కులకర్ణి, జయశ్రీ పల్లెం పాడారు. రవి నిడమర్తి బ్యూటిఫుల్ గా ట్యూన్ చేశారు. 'యద యద సవ్వడి, చేసెను సందడి, నువ్వు నన్ను తాకగా, రేగెను అలజడి, అట్ట అట్ట సూడకే ఎట్ట ఎట్ట ఆపనే, పొంగుతున్న ప్రేమనే.. పిల్లా' అంటూ సాగుతుందీ పాట. "కన్యాకుమారి" సినిమా నుంచి ఇప్పటికే హీరో విజయ్ దేవరకొండ రిలీజ్ చేసిన టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది.



## కీర్తిసురేశ వెడ్డింగ్‌కు గోవాలో అదిరిపోయే ప్లాన్..!

నేషనల్ అవార్డ్ విన్నింగ్ బ్యూటీ కీర్తిసురేశ్ (వ్యాపారవేత్త ఆంథోని తట్టిల్‌ను వివాహం చేసుకోబోతున్న విషయం తెలిసిందే. వెడ్డింగ్ డేట్‌పై త్వరలో క్లారిటీ ఇవ్వనున్నారు కుటుంబసభ్యులు. కాగా వెడ్డింగ్ ఎలా ఉండబోతుందనే దానిపై ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. తాజా సమాచారం ప్రకారం థీమ్ బేస్డ్ వెడ్డింగ్‌ను ప్లాన్ చేస్తున్నారట. రెండు రోజులపాటు జరుగనున్న ఈ వేడుకల్లో మూడు ఈవెంట్స్ ఉండబోతుండగా.. వీటిలో ఒక్కోటి ఒక్కో థీమ్‌తో ఉండనున్నాయని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు హిందూ, క్రిస్ట్రియన్ సంప్రదాయాల ప్రకారం కీర్తిసురేశ్ వెడ్డింగ్ జరుగనుండగా.. దీనికి సంబంధించిన ఏర్పాట్లు కూడా చకచకా జరుగుతున్నాయట. కీర్తిసురేశ్ ప్రస్తుతం వరుణ్ ధవన్‌తో కలిసి బేబిజాన్ సినిమాలో నటిస్తోంది. కీర్తిసురేశ్‌కు ఇది హిందీలో తొలి సినిమా. ఈ చిత్రం డిసెంబర్ 25న గ్రాండ్‌గా విడుదల కానుంది. మరోవైపు రివాల్వర్ రీటా సినిమాలో కూడా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది.



## 'కన్నప్ప'లో మంచు కూతుళ్ళు



డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన 'కన్నప్ప' చిత్రం నుంచి వస్తున్న ప్రతీ అప్డేట్ ఆడియెన్స్‌లో అంచనాలు పెంచేస్తూనే ఉన్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. అత్యంత భారీ క్రేజీ పాన్-ఇండియా ప్రాజెక్ట్ అయిన ఈ 'కన్నప్ప' ఏప్రిల్ 25, 2025న విడుదల కానుంది. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి సంబంధించిన మరో అప్డేట్‌ను సోమవారం నాడు రిలీజ్ చేశారు. కన్నప్ప ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతీ సోమవారం ఓ అప్‌డేట్ ఇస్తామని మేకర్లు ఇది వరకు ప్రకటించారు. ఇందులో భాగంగా విష్ణు మంచు పిల్లలు అరియానా మంచు, వివియానా మంచు ఫస్ట్ లుక్‌లను విడుదల చేశారు. అంతే కాకుండా ఈ రోజు విష్ణు మంచు కవల కుమార్తెల పుట్టినరోజులు కావడం కూడా విశేషం.ఈ పోస్టర్‌లో పిల్లలిద్దరూ గిరిజన వేషధారణలో చాలా డిఫరెంట్‌గా కనిపిస్తున్నారు. శ్రీ కాళహస్తి పురాణ కథ ప్రాముఖ్యతను చాటి చెప్పే పాటలో కనిపించనున్నారు. 'పాట పాడినా, నృత్యం చేసినా, ఇది శివుని కోసం' అని ఈ పోస్టర్‌లో చూపించారు. ఈ మేరకు విష్ణు మంచు పోస్ట్ చేస్తూ.. 'పుట్టినరోజు సందర్భంగా నా కుమార్తెల ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది అన్నారు.



## షార్ట్ ఫిలిం అవార్డ్స్ లో సాయిదుర్గ తేజ్ "సత్య"

హార్ట్ టచింగ్ షార్ట్ ఫిలింగా అందరి ప్రశంసలు పొందింది సుప్రీమ్ హీరో సాయిదుర్గ తేజ్ నటించిన "సత్య". ఈ షార్ట్ ఫిలిం ఫిలింఫేర్ షార్ట్ ఫిలిం అవార్డ్స్ 2024లో పీపుల్స్ ఛాయిస్ కేటగిరిలో అవార్డు గెల్చుకుంది. ఈ అవార్డు గెల్చుకున్న హ్యాపీ మూవ్ మెంట్ ను టీమ్ సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకున్నారు."సత్య" షార్ట్ ఫిలింలో స్వాతి రెడ్డి హీరోయిన్ గా నటించింది. హర్షిత్, హన్షిత నిర్మాతలుగా వ్యవహరించారు. విజయకృష్ణ వీకే దర్శకత్వం వహించారు. మ్యూజికల్ షార్ట్ ఫిలింగా "సత్య" ప్రేక్షకులకు మంచి అనుభూతిని ఇచ్చింది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.